


RNI APTEL /2017/74254

# సూర్య ఉదయం

ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం

తెలుగు దిన పత్రిక




ఎడిటర్ : యం. సునీల్ కుమార్ సంపుటి : 08 సంచిక : 99 మంగళవారం 03 - 03 - 2026 పేజిలు : 08 వెల రూ. 5 రూ/

Published From Kurnool : Circulated at VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam,Chittoor, Kurnool, Kadapa, Anantapuram, Hyderabad

## సిలిండర్ల డెలివరీలో డబ్బు వసూలు చేయొద్దు

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు
- బస్టాండ్లలో సౌకర్యాలు మెరుగ్గ ఉండాలి
- ఆర్టీజీఎస్, పబ్లిక్ పాజిటివ్ పర్సెప్షన్‌పై క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబు సమీక్ష
- వివిధ శాఖల సమర్థత పెరిగేలా, మెరుగైన సేవలు అందించేలా అధికారులకు పలు సూచనలు
- పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు
- దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని సీఎం స్పష్టం
- ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు



**అమరావతి :**

పశ్చిమాసియాలో తలెత్తిన యుద్ధం నేపథ్యంలో అక్కడ చిక్కుకున్న రాష్ట్ర ప్రజలను సురక్షితంగా తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సౌదీ అరేబియా, దుబాయ్, ఖతార్, కువైట్ తదితర దేశాల్లోని రాష్ట్ర ప్రజలను తిరిగి రాష్ట్రానికి రప్పించేందుకు కేంద్రంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. యుద్ధం, విమాన సర్వీసుల రద్దు కారణంగా అక్కడ చిక్కుకుపోయిన వారిని సంప్రదించి, తక్షణ సహాయం అందించేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. రాష్ట్రంలోని బాణసంచా తయారీ కేంద్రాల్లో పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా రక్షణ చర్యలపై తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం - మిగతా 2 లో

## నేడు తిరుమల ఆలయం మూసివేత



- చంద్రగ్రహణం కారణంగా తిరుమల ఆలయం మూసివేత
- నేడు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు మూసివేత
- అన్ని రకాల దర్శనాలను రద్దు చేసిన అధికారులు
- మరోవైపు, తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది
- గ్రహణం వీడిన అనంతరం ఆలయ శుద్ధి, ఇతర సంప్రదాయ కార్యక్రమాలు
- రాత్రి 7.30 గంటల తర్వాతే భక్తులను తిరిగి దర్శనానికి అనుమతి



## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

- వైసీపీ అధినేత జగన్
- యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన
- విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు
- కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచన
- బాధితుల కోసం కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

## భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి

- భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- టీ20 ప్రపంచకప్‌లో కెనడా ఆడడం సంతోషం కలిగించింది
- భారత్-కెనడా సీఈవోల ఫోరమ్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- టీ20 మ్యాచ్‌లా ఇరు దేశాల బంధం ముందుకు సాగాలని ఆకాంక్ష
- కెనడా ప్రధాని మార్క్ కార్నీతో ద్వైపాక్షిక చర్చలు జరిపిన మోదీ
- 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు



**ఢిల్లీ :**

ప్రధాని నరేంద్ర మోదీ, కెనడా ప్రధాని మార్క్ కార్నీ న్యూఢిల్లీలో జరిగిన 'ఇండియా-కెనడా సీఈవోల ఫోరమ్'లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఇరు దేశాల సంబంధాలను క్రికెట్‌తో పోల్చుతూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2023లో ఖలిస్తానీ వేర్పాటువాద కార్యకలాపాల కారణంగా దెబ్బతిన్న ద్వైపాక్షిక సంబంధాలను పునరుద్ధరించుకునే దిశగా ఇరువురు నేతలు చర్చలు జరిపారు.ఈ సమావేశంలో ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "మీలో చాలామంది క్రికెట్‌ను గమనిస్తూనే ఉంటారు. భారత్ వేదికగా జరుగుతున్న టీ20 వరల్డ్ కప్‌లో కెనడా జట్టు ఆడటం మనందరికీ ఎంతో సంతోషాన్నిచ్చింది. టీ20 క్రికెట్‌లో వేగవంతమైన నిర్ణయాలు, భయంలేని స్ట్రోక్స్, మ్యాచ్ విన్నింగ్ పార్ట్‌నర్‌షిప్‌లు ఎలా ఉంటాయో.. అలాగే భారత్, కెనడా - మిగతా 2 లో



## అమెరికా యుద్ధ విమానాలపై కువైట్ 'ఫ్రెండ్లీ ఫైర్'

- ఆ మూడు యుద్ధ విమానాలను కువైట్ పొరపాటున కూల్చింది: అమెరికా ప్రకటన
- కువైట్ గగనతలంలో పొరపాటున అమెరికా విమానాల కూల్చివేత
- ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో పాల్గొన్న మూడు ఎఫ్-15 విమానాలు ధ్వంసం
- ఇరాన్ దాడుల సమయంలో శత్రువులుగా భావించి కాల్పులు
- ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డ ఆరుగురు సిబ్బంది

## ఇరాన్ దాడిని ఖండించిన ప్రధాని నరేంద్ర మోదీ



- గల్ఫ్ దేశాల అధినేతలకు మోదీ ఫోన్
- సౌదీ అరేబియా యువరాజుతో ఫోన్లో మాట్లాడిన మోదీ
- బహ్రెయిన్ రాజు ఖలీఫాతో భారతీయుల భద్రతపై చర్చించిన ప్రధాని
- సౌదీ, బహ్రెయిన్‌లపై ఇరాన్ దాడిని ఖండించిన మోదీ

**ఢిల్లీ :**

అమెరికా-ఇజ్రాయెల్, ఇరాన్ దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తల నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గల్ఫ్ దేశాల అధినేతలతో అక్కడి భారతీయుల భద్రతపై చర్చలు - మిగతా 2 లో

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం



- కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్
- గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్
- తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక
- మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

**హైదరాబాద్ :**

మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం - మిగతా 2 లో

## 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా



- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తన మీద కేసులు పెట్టారని, కోర్టుకు వెళ్లారని గుర్తు చేసుకున్న రేవంత్ రెడ్డి
- రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే లక్ష్యమని వ్యాఖ్య

**హైదరాబాద్ :**

తాను 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా అనంతగిరి హిల్స్‌లో జరిగిన కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో పార్టీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ, ఏపీసీసీ - మిగతా 2 లో

## తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

- డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరంలో పాల్గొని దిశానిర్దేశం
- తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై ప్రధానంగా చర్చ
- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు.. రేసులో పలువురు సీనియర్ నేతలు
- రెండు సీట్లు గెలుచుకోవడంపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం
- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీఏసీల సంయుక్త భేటీకి రాహుల్ గాంధీ
- తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు
- ఈ నెల 16న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు 5 చివరి తేదీ



**హైదరాబాద్ :**

లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ ఇవాళ తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ పార్టీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ) సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్‌లోని ఎస్ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు జరిగాయి.ఇవాళ ఉదయం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన - మిగతా 2 లో

# సంపాదకీయం

## పొంగిన ప్రేమలు!



ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన ఒకే ఒక్కరోజు ఇజ్రాయెల్ పర్యటనతో ఇరుదేశాల సంబంధాల్లో నవశకానికి నాందిపలికారని మీడియా చర్చల్లో కొందరు విశ్లేషకులు మురిసిపోతున్నారు. 'సేమ్ పించ్' అంటూ దేశాధినేతలు ఇద్దరూ జోకులు వేసుకోవడం నుంచి దేశాల మధ్య సాన్నిహిత్యం వరకూ స్నేహం ఒక్కసారిగా అనేకమెట్లు ఎక్కిందని సంతోషిస్తున్నారు. ఇరుదేశాలూ తమబంధాన్ని అదనంగా 'ప్రత్యేక' చేర్చి వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయిని పెంచుకోవడమే కాక, రేపోమాపో స్వేచ్ఛావాణిజ్య ఒప్పందాన్ని కూడా చేసుకోబోతున్నాయి. మిత్రుడికంటే ఎక్కువ అని మోదీని నెతన్యాహూ ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. పర్యటన ఆరంభం నుంచి తిరిగి విమానం ఎక్కించే వరకూ మోదీని క్షణం కూడా విడిచిపెట్టలేదు. అంత గౌరవంగా చూసుకొని, ఎంతో ఘనంగా సత్కరించి పంపుతున్నప్పుడు మీరూ వచ్చి మా ఆతిథ్యాన్ని స్వీకరించండి అని ఆహ్వానించడం మర్యాద కనుక మోదీ అదే చేశారు.వాణిజ్యం, వ్యవసాయం, విద్య, ఇంధనం, సైబర్‌స్పేస్ తదితర మొత్తం పదిహేడు రంగాల్లో ఉభయదేశాల మధ్యా ఒప్పందాలు కుదిరాయి. టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ ద్వారా మిలటరీ హార్డ్‌వేర్ రెండుదేశాలూ కలిసి అభివృద్ధిచేస్తాయి. దీర్ఘకాలిక భాగస్వామ్యం స్థాయి మరింత హెచ్చింది కనుక రక్షణరంగంలో ఇజ్రాయెల్ సహకారంతో పాటు వాటా కూడా హెచ్చుతుంది. కృత్రిమమేధ, క్వాంటమ్, కీలక ఖనిజాల రంగాల్లోనూ ఇజ్రాయెల్ సహకారం లభించబోతోంది. ఇక, శాంతి, స్థిరత్వం, ఘర్షణలు, ఉగ్రవాదం ఇత్యాది పదజాలంతో మోదీ చేసిన ప్రకటనలు నెతన్యాహూకు ఎంతో సంతృప్తి కలిగించి ఉంటాయి. డిసెంబరులోనే నెతన్యాహూ ఈ పర్యటన తేదీని ప్రకటించిన నేపథ్యంలో, మోదీ మద్దతు సాధించడానికి ఈ స్వల్ప సమయాన్ని నెతన్యాహూ ఎంతో ప్రణాళికాబద్ధంగా వినియోగించుకున్నట్టుంది. ఈ ఏడాది ఆయన ఎన్నికలు ఎదుర్కోబోతున్న తరుణంలో మిగతా దేశాధినేతల రాకపోకలు ఆయనకు అవసరం. ప్రపంచమంతా తనను హీరోగా చూస్తున్నదని చెప్పుకోవడం ముఖ్యం. మోదీ పర్యటన ఈ విషయంలో ఆయనకు రాజకీయంగా ఉపకరిస్తుంది. ఏడేళ్ళక్రితం పర్యటనలో కంటే మోదీని నెతన్యాహూ అధికంగా కీర్తించడం, ఆలింగనాలు చేసుకోవడం అందుకే.గాజాను సంపూర్ణంగా నేలమట్టం చేసి, శాంతి ఒప్పందం అంటూ ఒకటి ఎట్టకేలకు కుదిరినప్పటికీ, ఇప్పటికీ పాలస్తీనియన్లకు తగినంత ఆహారం అందనివ్వకుండా, దాడులు కొనసాగిస్తున్న నెతన్యాహూతో నేరుగా భేటీ కావడానికి మిగతాదేశాధినేతలు సంకోచిస్తున్న తరుణంలో మోదీ పర్యటన జరిగింది. వేలాదిమంది పాలస్తీనియన్లను సంహరించి, లక్షలాదిమందిని తరిమికొట్టి, మహామారణకాండకు కారకుడైన నెతన్యాహూ గాజా తదనంతరం వెస్ట్‌బ్యాంక్ సంపూర్ణ దురాక్రమణకు కుట్రలకు తెరదీసిన నేపథ్యంలో, ముస్లిం దేశాలతో పాటు, యూరప్ కూడా తీవ్రంగా గర్హిస్తున్నది. అందరూ తనను వదిలేసిన ఈ పాడుకాలంలో మోదీ తనకు అండగా వచ్చినందుకు నెతన్యాహూకు సంతోషం కలగడం సహజం. అవినీతి మీద విచారణలు, కేసులు ఒకపక్క ఉండగా, మరోపక్క ప్త్ర023నాటి ఘటనలో భద్రతావైఫల్యం కూడా నెతన్యాహూ పీకకు చుట్టుకుంది. తనవద్ద ఉన్న ఇజ్రాయెలీ బందీలను హమాస్ అప్పగించిందే తప్ప, సుదీర్ఘయుద్ధంలో నెతన్యాహూ సైన్యాలు ఎవరినీ విడిపించింది లేదు. హమాస్ అంతుచూస్తానన్న ఆయన శపథం కూడా నెరవేరలేదు. యుద్ధాన్ని సాగదీసి ఇజ్రాయెలీ ప్రజలకు, సైన్యానికి, ఖజానాకు తీవ్ర నష్టం కలిగించాడన్న ఆరోపణలు కూడా బలంగా ఉన్నాయి.ఈ నేపథ్యంలో, హమాస్ ఉగ్రదాడిని ప్రస్తావించి, ఆ ఘోరకలిలో అనేకమంది ప్రాణాలు కోల్పోవడం పట్ల భారత్ తన బాధను పంచుకుంటున్నదంటూ ప్రకటించిన మోదీ, తదనంతరం నెతన్యాహూ సాగించిన మారణకాండలో డెబ్బైరెండువేల మంది పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయిన ఊసెత్తకపోవడం ఇజ్రాయెల్ ప్రధానికి నచ్చింది. పశ్చిమాసియాలో శాంతి మీద భారత ప్రయోజనాలు ఆధారపడివున్నాయని అంటున్న భారత ప్రధాని అక్కడి మిగతాదేశాలతో సత్సంబంధాల గురించి పెద్దగా పట్టించుకోకుండా, ఇజ్రాయెల్ పక్షాన గట్టిగా నిలబడతామని హామీ ఇచ్చినందుకు నెతన్యాహూ తెగ సంతోషించివుంటారు. మిగతాదేశాలు తనను యుద్ధపిపాసిగా వెలివేస్తే, అంతర్జాతీయ న్యాయస్థానం యుద్ధనేరస్తుడిగా ముద్రవేస్తే, మోదీ వచ్చి పలుమార్లు ఆలింగనం చేసుకున్నందుకు నెతన్యాహూ ఉబ్బితబ్బిబ్బయ్యారు. విమానం ఎక్కబోతున్న మోదీని ఏకంగా ముద్దాడేంత ప్రేమ పొంగుకొచ్చింది అందుకే.

## నేడు తిరుమల ఆలయం మూసివేత

**మొదటిపేజీ తరువాయి** – చంద్రగ్రహణం కారణంగా నేడు తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయ తలుపులను మూసివేస్తున్నట్లు టీటీడీ అధికారులు ప్రకటించారు. గ్రహణ ప్రభావం కారణంగా ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆలయాన్ని పూర్తిగా మూసివేస్తారు. ఈ నేపథ్యంలో నేడు జరగాల్సిన వీఐపీ బ్రేక్ దర్శనాలు, ఆర్జిత సేవలు మరియు ప్రత్యేక ప్రవేశ దర్శనాలను అధికారులు పూర్తిగా రద్దు చేశారు.రాత్రి వరకు మాత్రమే భక్తులను క్యూలైన్లలోకి అనుమతించారు అలాగే తిరుపతిలో జారీ చేసే నేటి కోటా సర్వదర్శనం టోకెన్లను కూడా రద్దు చేస్తున్నట్లు టీటీడీ స్పష్టం చేసింది.మరోవైపు, తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా పెరిగింది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్టుమెంట్లన్నీ నిండిపోయి, భక్తులు వెలుపల ఉన్న క్యూలైన్ల వరకు వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు స్వామివారి సర్వదర్శనం లభించడానికి సుమారు 12 గంటల సమయం పడుతోంది. నిన్న ఒక్కరోజే 83,122 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకోగా, 30,054 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారి హుండీ ఆదాయం 4.49 కోట్ల రూపాయలు. గ్రహణం వీడిన అనంతరం ఆలయ శుద్ధి, ఇతర సంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించి, రాత్రి 7.30 గంటల తర్వాతే భక్తులను తిరిగి దర్శనానికి అనుమతిస్తారు.

## భారత్, కెనడా కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి

**మొదటిపేజీ తరువాయి** – కూడా కలిసి భవిష్యత్తును తీర్చిదిద్దుకుంటాయి" అని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భారత్ అభివృద్ధి ప్రయాణంలో భాగం కావాలని ఆయన పారిశ్రామికవేత్తలను ఆహ్వానించారు.మరోవైపు, భారత్‌లో జరిగిన 2026 ఐసీసీ మెన్స్ టీ20 వరల్డ్ కప్‌లో కెనడా ప్రదర్శన అంతంతమాత్రంగానే సాగింది. గ్రూప్–డిలో దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, ఆఫ్ఘనిస్తాన్, యూఏఈ వంటి జట్లతో పోటీపడిన కెనడా.. ఆడిన నాలుగు మ్యాచ్‌లలోనూ ఓటమిపాలై గ్రూప్ దశలోనే నిష్క్రమించింది. యూఏఈతో జరిగిన మ్యాచ్‌లో చివరి ఓవర్ వరకు పోరాడినా 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. బ్యాటింగ్‌లో అప్పుడప్పుడు మెరుపులు మెరిపించినా, నిలకడలేమి కారణంగా సూపర్–8 రేసులోకి రాలేకపోయింది.

## ఇరాన్ దాడిని ఖండించిన ప్రధాని నరేంద్ర మోదీ



**మొదటిపేజీ తరువాయి** – జరిపారు. అదే సమయంలో గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు. ఆయా దేశాధినేతలకు ఫోన్ చేసి వివరాలు కనుక్కున్నారు.సౌదీ అరేబియా యువరాజు మహ్మద్ సల్మాన్‌తో ప్రధాని మోదీ ఫోన్లో మాట్లాడారు. బహ్రెయిన్ రాజు హమద్ బిన్ ఇసా అల్ ఖలీఫాతో కూడా మాట్లాడారు. ఆ దేశాల్లోని భారతీయుల భద్రతపై వారితో చర్చించారు. సౌదీ అరేబియా, బహ్రెయిన్‌ల నాయకులతో చర్చల సందర్భంగా ఆ దేశాలపై ఇరాన్ దాడులను మోదీ ఖండించారు.అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు ప్రారంభమైనప్పటి నుంచి గల్ఫ్ దేశాల నాయకులతో ప్రధాని మోదీ నిత్యం సంప్రదింపులు జరుపుతున్నారు.ఆదివారం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూతో ఫోన్‌లో మాట్లాడారు. యూఏఈ అధ్యక్షుడు షేక్ మహ్మద్ బిన్ జాయెద్ అల్ నహ్యాన్‌తో కూడా మాట్లాడారు. భారతీయుల క్షేమం కోసం కృషి చేస్తున్నందుకు అల్ నహ్యాన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. గల్ఫ్ దేశాల్లోని పరిస్థితిని సమీక్షించడానికి ప్రధానమంత్రి భద్రతా కేబినెట్ కమిటీ నిన్న సమావేశమైంది.

# సిలిండర్ల డెలివరీలో డబ్బు వసూలు చేయొద్దు



**మొదటిపేజీ తరువాయి** – చేయాలని సీఎం స్పష్టం చేశారు.పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా అక్కడ చిక్కుకున్న తెలుగువారి పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఉండవల్లిల క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్ అధికారులు, ఏపీఎన్ఆర్టీ ప్రతినిధులతో సమీక్షించారు. సహాయక చర్యల విషయంలో ఏపీ ఎన్ఆర్టీ, ఆర్టీజీఎస్ కలిసి పనిచేయాలని, నిరంతరం పరిస్థితిని పర్యవేక్షించాలని అధికారులకు సీఎం చెప్పారు. కేంద్రం ద్వారా ఆయా దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరపాలని సూచించారు. వివిధ ప్రాంతాల్లో చిక్కుకుపోయిన రాష్ట్ర ప్రజలు ఎవరూ ఆందోళన చెందవద్దని, రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.ఏపీ ఎన్ఆర్టీతో కలిసి చర్యలు: గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న రాష్ట్ర ప్రజల రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎన్ఆర్టీతో కలిసి చర్యలు చేపట్టింది. వారికి సహాయం కోసం 0863–2340678 హెల్ప్ లైన్ నెంబర్, 85000 27678 వాట్సప్ నెంబర్‌ను 24 గంటలు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఏపీ ఎన్ఆర్టీ కో ఆర్డినేటర్ల ద్వారా తాత్కాలిక వసతి కల్పిస్తున్నారు. ప్రవాసాంధ్రులు సంప్రదించిన వెంటనే ఏపీ ఎన్ఆర్టీ వారికి తక్షణం సహాయ, సహకారాలు అందించేలా ఏర్పాట్లు చేశారు.అన్ని ప్రభుత్వ శాఖల్లో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ వినియోగించుకోవడం ద్వారా పాలనలో సమర్థత మరింత పెంచుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. డ్రోన్, సీసీ టీవీ కెమేరాలు, శాటిలైట్ సమాచారాన్ని సమీకృతం చేసి వినియోగించుకునేలా ఒక మెకానిజం తీసుకురావాలని అధికారులకు ఆదేశించారు. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, పనితీరు మెరుగు పరుచుకునేందుకు అధికారులు తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుసగా జరుగుతున్న ప్రమాదాలు, సంఘటనలపై అప్రమత్తంగా ఉండాలని, ముందస్తు జాగ్రత చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం: రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్ స్టేషన్లలో తాగునీటికి ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. బస్ స్టేషన్‌కు వచ్చిన దగ్గర నుంచి గమ్యస్థానం చేరే వరకు ప్రయాణం సౌకర్యవంతంగా జరిగేలా పరిస్థితులు ఉండాలన్నారు. ఆర్టీసీ బస్సు సర్వీసులు బావున్నా, బస్ స్టేషన్‌లో సౌకర్యాలు, ఔట్ సోర్సింగ్ సర్వీసులు మెరుగ్గా ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్ స్టేషన్‌లో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏరియాపై ప్రయాణికుల నుంచి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. దీపం పథకం కింద ఇస్తున్న గ్యాస్ సిలిండర్ల డెలివరీకి డబ్బులు వసూలు చేయకుండా కఠినంగా వ్యవహరించాలని సీఎం స్పష్టం చేశారు. పెన్షన్ల పంపిణీలో ఎలాంటి లోటుపాట్లు జరగకుండా అట్టడుగు స్థానంలో ఉన్న స్వర్ణ గ్రామాలు, స్వర్ణ వార్డులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం దగ్గరున్న సమాచారం కాకుండా, అదనపు సమాచారం కోసం మాత్రమే ఇకపై సర్వేలు జరపాలి తప్ప, పదేపదే ఒకేరకమైన సమాచారం కోసం ప్రజలను, ప్రభుత్వ సిబ్బందిని ఇబ్బంది పెట్టవద్దని అధికారులకు ముఖ్యమంత్రి స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు.రాష్ట్రంలో వాట్సప్ మనమిత్ర సేవలను మరింత విస్తృతం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరిం చారు. వాట్సప్ సేవల సంఖ్యను 953కి పెంచినట్టు తెలిపారు. వీటన్నింటినీ సులభంగా వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సీఎం దిశానిర్దేశం చేశారు. రిజిస్ట్రేషన్ శాఖలో స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలు, సిబ్బంది ప్రవర్తనపై సంతృప్తి వ్యక్తమైందని అధికారులు సీఎంకి వివరించారు. అవినీతికి తావులేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయితీ కలిగిన అధికారులకే అవకాశం ఇవ్వాలని చెప్పారు. వాట్సప్ మనమిత్ర సేవలు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని నూటికి నూరు శాతం వాట్సప్ సేవల వినియోగం జరగాలని తేల్చిచెప్పారు.

# గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

**మొదటిపేజీ తరువాయి** – మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు.అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అమెరికా యుద్ధ విమానాలపై కువైట్ 'ఫ్రెండ్లీ ఫైర్'

**మొదటిపేజీ తరువాయి** – కువైట్ గగనతలంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. ఇరాన్ పై ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీలో భాగంగా విధులు నిర్వర్తిస్తున్న మూడు అమెరికా ఎఫ్–15ఈ స్ట్రైక్ ఈగల్ యుద్ధ విమానాలు కుప్పకూలాయి. ఈ విమానాలను తామే కూల్చామని ఇరాన్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇవి శత్రువుల దాడిలో కూలిపోలేదని.. మిత్రదేశమైన కువైట్ ఎయిర్ డిఫెన్స్ దళాలే వీటిని పొరపాటున కూల్చేశాయని అమెరికా సైన్యం ఓ ప్రకటన చేసింది. ఈ విషయాన్ని అమెరికా సెంట్రల్ కమాండ్ అధికారికంగా ధృవీకరించింది.అమెరికా కాలమానం ప్రకారం మార్చి 1వ తేదీ రాత్రి 11:03 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఆ సమయంలో ఇరాన్ నుంచి యుద్ధ విమానాలు, డ్రోన్లు, బాలిస్టిక్ క్షిపణులతో దాడులు జరుగుతున్నాయి. ఈ తీవ్ర ఉద్రిక్తతల నడుమ.. అమెరికా విమానాలను శత్రువుల విమానాలుగా పొరబడిన కువైట్ బలగాలు కాల్పులు జరపడంతో అవి కూలిపోయాయి. దీన్నే సైనిక పరిభాషలో 'ఫ్రెండ్లీ ఫైర్' అంటారు.అదృష్టవశాత్తు మూడు విమానాల్లోని మొత్తం ఆరుగురు పైలెట్లు (ఎయిర్ క్రూ) పారాచూట్ల ద్వారా సురక్షితంగా కిందకు దిగారు. వారిని వెంటనే రక్షించామని, ప్రస్తుతం వారంతా ఆరోగ్యంగా ఉన్నారని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై కువైట్ స్పందించిందని.. ఇది పొరపాటున జరిగిన చర్యగా అంగీకరించిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ క్లిష్ట సమయంలో కువైట్ రక్షణ దళాలు అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అమెరికా పేర్కొంది. ఘటనకు దారితీసిన పూర్తి కారణాలపై దర్యాప్తు జరుగుతోంది.



# తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

**మొదటిపేజీ తరువాయి** – స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రేవంత్‌తో కలిసి ఆయన వికారాబాద్‌కు బయలుదేరారు. వికారాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాహుల్‌కు స్వాగతం పలికారు.పీఏసీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ అనంతగిరి హిల్స్‌లోని హరిత రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ తెలంగాణ చెందిన నూతన డీసీసీ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన 10 రోజుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించి, పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో భాగంగా తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు. ఈ నెల 16న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు 5 చివరి తేదీ. కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్యామ్ మోహన్ అనంతుల, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వి. హనుమంతరావు, ప్రణాళికా సంఘం ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి తదితరులు రాజ్యసభ టికెట్లను ఆశిస్తున్నారు.ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డి పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుంది. 119 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు, మిత్రపక్షం సీపీఐకి ఒకరు, స్నేహపూర్వక పార్టీ ఎంఐఎంకు ఏడుగురు సభ్యుల మద్దతు ఉండటంతో రెండు స్థానాలనూ సునాయాసంగా గెలుచుకునే అవకాశం ఉంది. సింఘ్వీని మళ్లీ నామినేట్ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అభ్యర్థులపై అధికారిక ప్రకటన ఈ నెల 4న వెలువడే అవకాశం ఉంది.



## 19 ఏళ్లలో జెడ్పీటీసీ స్థాయి నుంచి ముఖ్యమంత్రిని అయ్యా



**మొదటిపేజీ తరువాయి** – చీఫ్ షర్మిల తదితరులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, తాను రాజకీయాల్లో ఎప్పుడూ ప్రజా సమస్యలపై గళమెత్తానని అన్నారు. తన రాజకీయ జీవితంలో ఎప్పుడూ పైరవీలు చేయలేదని తెలిపారు. తన మీద అనేక కేసులు పెట్టారని, కోర్టుకు కూడా వెళ్లానని గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చేయడమే తమ లక్ష్యమని అన్నారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త లక్ష్యం కూడా అదేనని అన్నారు.దేశం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని వ్యాఖ్యానించారు. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని, రాహుల్ గాంధీ అనేక సమస్యలపై పోరాటం చేశారని ముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, కేసీ వేణుగోపాల్,కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ం

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం



**మొదటిపేజీ తరువాయి** – వ్యక్తం చేశారు. ఈరోజు మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు.ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని, ఇప్పటికే ఆ పార్టీలో అంతర్యుద్ధం మొదలైందని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ... ఆయన కేవలం 'మూటల' కోసమే రాష్ట్రానికి వచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే బుల్డోజర్లతోనే సమాధానం చెబుతామని బండి సంజయ్ అన్నారు.

సూర్య ఉదయం
ప్రతి పదం... ప్రజా శ్రేయస్కరం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 03 - 03 - 2026

# అనారోగ్యంతో వైస్సార్సీపీ వార్డు మెంబెర్ మృతి

- మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5000/- వేలు ఆర్థిక సహాయం అందజేసిన వైసీపీ మండల కన్వీనర్ రాంమోహన్ రెడ్డి...

- అధర్య పడొద్దు అండగా ఉంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా...



పెద్దకడుబూరు మార్చి 02 :- చిన్నకడుబురు గ్రామంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వార్డు మెంబెర్ అయినా కలగట్ల చిన్న వెంకటేష్ వయసు (56) సంవత్సరాలు ఆదివారం సాయంత్రం 6గంటల సమయంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కర్నూలు అశ్విని ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించడం జరిగింది...ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ రాంమోహన్ రెడ్డి తక్షణమే చిన్నకడుబుర్ గ్రామానికి చేరుకొని మృతునికి నివాళులు అర్పించారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధర్య పడొద్దు అండగా ఉంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు... అనంతరం మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు.

# అర్హులైన రెవిన్యూ గ్రామ సేవకులను వీఆర్వోలుగా గుర్తించాలి



(సూర్య ఉదయం ప్రతినిధి మంత్రాలయం) మార్చి 3 తేదీ :వీఆర్ఏలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ గ్రామ సేవకుల సంఘం (వీఆర్ఏ) కోసిగి మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిప్యూటీ తాసిల్దార్ దేవనాథ్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సిఐటియు కోసిగి మండల కార్యదర్శి రాముడు,వీఆర్ఏ సంఘం జిల్లా నాయకులు రాజు, శాంతరాజులు మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సహాయకులకు తక్షణమే పేస్కేల్ అమలు చేయాలని అర్హత ఉన్న వీఆర్ఏలకు వీఆర్వోలుగా రికార్డ్ అసిస్టెంట్లుగా వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్ కల్పించాలని ఏళ్ల తరబడి నామినేలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా నియమించాలని అటెండర్ మరియు నైట్ వాచ్మెన్ ప్రమోషన్ కోట 20 శాతం నుంచి 70 శాతానికి పెంచాలని తదితర సమస్యల పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో మల్లికార్జున, లక్ష్మన్న ,తిక్కయ్య,మల్లయ్య ,వందగల్లు తిమ్మప్ప, తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఆలూరు నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేసిన

ఎంపీ నాగరాజు

నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎంపీ



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గంలో ఎంపీ బస్తిపాటి నాగరాజు సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి వైకుంఠం జ్యోతి తో కలిసి నియోజకవర్గంలో పర్యటించిన ఆయన ఎంపీ పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించడంతో పాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.ముందుగా దేవనకొండ మండల కేంద్రంలోని దివానే మూగి తాత ఉరుసు సందర్బంగా దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మండల టీడీపీ కార్యాలయంలో పార్టీ నేతలతో సమావేశమై రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల పై చర్చించారు.. అనంతరం ఆలూరులోని బెల్లగుండు ఆంజనేయ స్వామి ఆలయంలో ఎంపీ నిధులు రూ.70 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్ కి భూమి పూజ చేయడంతో పాటు..ఆస్పరి మండలంలోని పెద్ద హోతూరు గ్రామంలో ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఏ నిధులు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న సీ.సీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు..ఈ కార్యక్రమం అనంతరం చిన్న హోతూరు గ్రామంలోని ప్రభుత్వ బీ.సీ వసతి గృహంలో ఎంపీ నిధులు రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన షెడ్డును ప్రారంభించడం తో పాటు గ్రామంలో ఎం.జీ.ఎన్.ఆర్.ఈ.జీ.ఏ నిధులు రూ.25 లక్షలతో నూతనంగా నిర్మించిన సీ.సీ రోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వెనుకబడిన ఆలూరు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ ,రాష్ట్ర వాల్మీకి, కురువ కార్పొరేషన్ల చైర్మన్లు కప్పట్రాళ్ల బొజ్జమ్మ, మాన్వి దేవేంద్రప్ప, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు రామకృష్ణ, వెంకట రాముడు, ఉదయ్ కుమార్ మరియు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో

కర్నూలు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ని కలిసిన వైయస్సార్సీపి

నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :బస్తిపాడు గ్రామంలో యదేచ్చగా అక్రమంగా మట్టి తవ్వకాలు, ఇష్టానుసారంగా తవ్వకాలు చేస్తుంటే అధికారులు నిర్లక్ష్యంగావ్యవహరిస్తున్నార ని ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వైఖరిని వదులుకొని అక్రమ తవ్వకాలను నిలిపి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ని కోరారు.అలాగే కర్నూలు నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ నుండి జాతీయ రహదారి సర్వీస్ రోడ్లను రింగ్ రోడ్డు వరకు మరమ్మత్తులు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా కలెక్టర్ ని వైఎస్ఆర్సీపీ నాయకులతో కలిసి వీటిపై తగు చర్యలు తీసుకోవాలని అర్జీని అందజేశారు అనంతరం ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ ని కలిసి ఇసుక తరలింపులో కూటమి ప్రభుత్వం నాయకులు పోలీసులు, వైసీపీ కార్యకర్తల ట్రాక్టర్ల పట్ల వివక్షత నిర్వహిస్తూ, ట్రాక్టర్లను అడ్డుకుంటున్నారని, ఇసుక తీసుకెళ్తున్న ట్రాక్టర్ల వారి పట్ల వివక్షత చూపుతున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ ని కలిసి అర్జిని అందజేసిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు,పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 28 వ వార్డు కార్పొరేటర్ నారాయణరెడ్డి , బస్తిపాడు రమణారెడ్డి , పందిపాడు శివ శంకర్ రెడ్డి , శకునాల పుల్లారెడ్డి , చెట్ల మల్లాపురం మధుగారు మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం

నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :వయోజన విద్యకు ఉల్లాస్‌తో ఊతం లభిస్తోందని, సమాజంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ఉల్లాస్ పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతన విద్యావిధానం2020లో భాగంగా 'ఉల్లాస్' (సమాజంలో ప్రతి ఒక్కరికీ జీవితాంత విద్యాభ్యాస అవగాహన) పేరుతో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. గతంలో అమలులో ఉన్న సాక్షర భారత్ కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ఉల్లాస్ అక్షరఆంధ్ర పేరుతో రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లు తెలిపారు. 15 ఏళ్లకు పైబడిన వయోజనుల్లో, ముఖ్యంగా మహిళల్లో ఉన్న నిరక్షరాస్యులను గుర్తించి వారికి అక్షరజ్ఞానం కల్పించడం, మధ్యలో చదువు మానేసిన విద్యార్థులను తిరిగి ఓపెన్ పది, ఇంటర్ తరగతుల్లో చేర్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వివరించారు. ఈ ప్రక్రియను సులభతరం చేయడానికి ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం రూపొందించినట్లు పేర్కొన్నారు.కార్యక్రమంలో సిఎంఎం సుధాకర్, ఎస్ఈ రమణమూర్తి, ఎమ్ఈ మనోహర్ రెడ్డి, డిసిపి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

# తలనీలాలు ప్రోగుచేసుకొను టెండర్ ఆహ్వానం



కౌతాళం మార్చి 02(సూర్యఉదయం):-కర్నూలు జిల్లా,కౌతాళం మండలం పరిధిలో ఉరుకుంద గ్రామంలో వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ ఈరణ్ణ స్వామి వార్ల దేవస్థానంలో భక్తులు శ్రీ స్వామివారికి సమర్పించు తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కు సంబంధించి ఈ నెల 6వ తేదీన శుక్రవారం ఉదయం 11గంటలకు దేవస్థాన కార్యాలయంలో ఆన్లైన్ టెండర్,సీల్డ్ టెండర్ మరియు బహిరంగ వేలము ద్వారా నిర్వహించబోతున్నట్టు ఆలయ సిబ్బంది ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

# కర్నూలు మెడికల్ కాలేజీలో 'ఎడ్‌మెడ్ ఆధారిత పైలెట్ ప్రాజెక్ట్ ను ప్రారంభించిన

అడిషనల్ డీఎంఏలు, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కే చిట్టి నరసమ్మ, సూపరిండెంట్ డాక్టర్ కే వెంకటేశ్వర్లు



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :ఆధునిక సాంకేతికతను వైద్య విద్యలో సమర్థవంతంగా వినియోగిస్తూ, విద్యార్థుల నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు కర్నూలు మెడికల్ కాలేజీ 'ఆధారిత జదీవీజు పైలెట్ ప్రాజెక్టును సోమవారం రోజు అడిషనల్ డీఎంఈలు, కర్నూలు మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఎన్‌టిఆర్ యూనివర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ ఆధ్వర్యంలో, జాతీయ వైద్య కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అమలులో ఉన్న జశీఎజూవ్‌వఅఎఎ ధీుంవఎ వీవఎఅఖుత్రీ జుఎబఖ్ఆశీఅ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి ఈ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టారని రాష్ట్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో ప్రాయోగికంగా అమలు చేయబడుతున్న ఈ పైలెట్ ప్రాజెక్ట్‌లో భాగంగా కర్నూలు మెడికల్ కాలేజీ ఎంపిక చేయడం పట్ల ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ కి ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా "వైద్య విద్యలో డిజిటల్ పరివర్తనకు ఇది ఒక ముఖ్యమైన అడుగు అని విద్యార్థులు సాంకేతిక వనరులను సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలి" అని కోరారు."ఆధారిత ఈ విద్యా వేదిక ద్వారా భవిష్యత్తులో వైద్య విద్యార్థులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తయారవుతారు" అని అన్నారు. జుఎవఎ రూపకర్త డాక్టర్ చంద్రశేఖర్ బందుగల ఇదే కాలేజీ పూర్వ విద్యార్థి కావడం అమెరికాలో మెడికల్ ఎడ్యుకేషన్ లో గ్రాడ్యుయేషన్ చేసి చక్కటి అనుభవంతో తిరిగి మన దేశ వైద్య విద్యార్థులకు ఏఐ సేవలు అందించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.ప్లాట్‌ఫామ్ ప్రత్యేకతలు ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు కింది సౌకర్యాలు అందుబాటులో ఉంటాయి:2,695 కంటే ఎక్కువ చీవీజ గుర్తింపు పొందిన కంపెటెన్సీల ఆధారంగా రూపొందించిన డిజిటల్ లెర్నింగ్ మాడ్యూల్స్, వంటి జాతీయ, అంతర్జాతీయ పరీక్షలకు ప్రత్యేక ప్రిపరేషన్ మెటీరియల్‌లెక్చర్ ప్లాన్లు ప్రెజెంటేషన్లు, క్లినికల్ నోట్స్, ప్రాక్టీస్ ప్రశ్నలు,అసెస్మెంట్ టూల్స్ మరియు ప్రోగ్రెస్ ట్రాకింగ్ సిస్టమ్‌అధ్యాపకులకు బోధనలో సులభతరం చేసే ఆధారిత సహాయక విధానాలు ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థుల వ్యక్తిగత అభ్యాస శైలి కు అనుగుణంగా మార్గదర్శనం లభిస్తుంది. అలాగే అధ్యాపకులకు బోధనలో సమర్థత పెరుగుతుంది.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ విజయ్ ఆనంద్ బాబు, డాక్టర్స్ సింధియా శుభప్రద,ఏవో నాగమణి మరియు ఇతర అధ్యాపకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అల్లాపూర్ లో పలు కాలనీలలో ఎమ్మెల్యే పర్యటన









సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:సోమవారం కూకట్పల్లి నియోజక వర్గం ఎమ్మెల్యే మాధవరం క్రిష్ణరావు, అల్లాపూర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ సబిహా గౌసుద్దీన్, మేడ్చల్ జిల్లా మైనారిటీ అధ్యక్షులు మొహమ్మెద్ గౌసుద్దీన్, అల్లాపూర్ డివిజన్ లోని పలు బస్తిలు, స్వర్దర్ నగర్, రాజీవ్ గాంధీ నగర్, అల్లాపూర్, శివాజీ నగర్, రామారావు నగర్ లో పర్యటించారు. సబ్దర్ నగర్ వాసవి దగ్గర కల్వర్ట్ పనులు నిర్మాణం కొరకు, మరియు రాజీవ్ గాంధీ నగర్ జ బ్లాక్ నుండి-ూ బ్లాక్ బండ పక్క నుండి రోడ్ వేయాలని స్థానిక ప్రజలు ఎమ్మెల్యే ను కోరడం జరిగింది. ఈ విషయమై తప్పకుండ ఆయా విభాగ అధికారులతో మాట్లాడి త్వరలో రోడ్ పనులను పారంబిస్తామని హామీ ఇచ్చారు. అలాగే సర్వే నెంబర్ 18, నుండి క్యాబా మస్జీద్ వరకు స్ట్రామ్ వాటర్ డ్రైన్ పనులను పరిశీలించారు, అదేవిదంగా శివాజీ నగర్ లో గత కొన్ని ఏళ్ళుగా బస్తి వాసులు తమకంటూ ఒక కమ్యూనిటీ హాల్ నిర్మించాలని కోరడం తో స్థలాన్ని పరిశీలించారు, రామారావు నగర్ లో నాలా పనులు పూర్తి అయినప్పటికీ 100 మీటర్లు నాలా పనులు పెండింగ్ ఉండటం తో ఇంజనీరింగ్ సెక్షన్ ఈఈ ని ఎస్టిమేట్ వేసి తన దృష్టికి తీసుకురావాలని తదుపరి శాంక్షన్ చేపించి పనులను ప్రారంబించాలని అధికారులకు తెలియజేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముస్లింలకు రంజాన్ వచ్చిందంటే ఏదో ఒక రూపాన వారికి ఆర్థికంగా చేయూతనివ్వడమే కాకుండా రంజాన్ తోఫా ఇచ్చేవారమని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి ఆమడ దూరాన్ని నిలిపి పెండింగ్ పనులు కూడా పూర్తి చేయడం లేదని శానిటేషన్ విషయంలో అశ్రద్ధ వహించడం వల్ల దోమల విపరీతంగా పెరిగిపోయి ప్రజలు డెంగ్యూ, మలేరియా వంటి రోగాల బారిన పడి నరకయాతన అనుభవిస్తున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని శానిటేషన్ డ్రైనేజ్, పెండింగ్ పనులు పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈఈ రాజేశ్వరి, డిఈ రమేష్, ఏఈ రంజిత్,వర్క్ ఇన్స్పెక్టర్ వినాయక్ రావు వాటర్ వర్క్స్ మేనేజర్ విలియమ్స్, ఎంటమాలజీ డిపార్ట్మెంట్, అల్లాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ లింగాల ఐలయ్య , నాగుల సత్యం హమీద్, రియాజ్, యోగిరాజు, విజయ గౌడ్, బాలయ్య, మోహన్, నసీర్, జిలాని, రమేష్, గ్యానేశ్వర్, రఫీక్, సలీం, నూర్ ఖాన్, మొయిజ్, రాంబాబు, దుర్గా, జిబెర్, రాజు, అస్లాం, రవీంద్ర రెడ్డి, రామ్ రెడ్డి, సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్ష కాంట్రాక్ట్ మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను

రెగ్యులర్ చేయాలి

టైం స్కేల్ ను అమలు చేయాలి



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు : సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, కనీస టైం స్కేల్ ను అమలు చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు మార్చి 6వ తేదీన విజయవాడలో జరుగుతున్న చలో విజయవాడ కార్యక్రమానికి సంబంధించిన వినతి పత్రాన్ని అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ చీ దీ లోక రాజు గారికి అందజేశారు జేఏసీ రాష్ట్ర నాయకులు ఎం.డి. అంజిబాబు జేఏసీ రాష్ట్ర కో-చెర్మన్ మహమ్మద్ రఫీ జిఎస్టి జిల్లా నాయకులు మధుసూదన్ వినతి పత్రాన్ని అందజేసిన వారిలో ఉన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులందరినీ రెగ్యులర్ చేయాలని, కనీస వేతనాలు (మినిమం టైం స్కేల్ ) అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు హెచ్.ఆర్. పాలసీని అమలు చేయాలని కోరారు ఉద్యోగులకు భద్రత కల్పించాలని కనీస సౌకర్యాలు అమలు చేయాలని కోరారు వివిధ రాష్ట్రాలలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలియజేశారు పంజాబు, హర్యానా, హిమాచల్ ప్రదేశ్, మణిపూర్, సిక్కిం, మధ్యప్రదేశ్ రాష్ట్రాలలో ఉద్యోగులను క్రమబద్ధీకరించడమే కాకుండా ఉద్యోగ భద్రత కల్పిస్తున్నారని, ఉద్యోగులందరికీ ఆరోగ్య భద్రత కల్పిస్తున్నారని ప్రభుత్వ ఉద్యోగులతో పాటు సర్వ శిక్ష ప్రాజెక్టులో పని చేస్తున్న ఉద్యోగులందరికీ సమానంగా సౌకర్యాలు కల్పిస్తున్నారని తెలియజేశారు ఇతర రాష్ట్రా లలో ఏ రకంగా ఉద్యోగులకు సౌకర్యాలు కల్పిస్తున్నారో అటువంటి సౌకర్యాలు మన రాష్ట్రంలో కూడా కల్పించాలని కోరారు మనకంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్న రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకొని అటువంటి సౌకర్యాలు కల్పించాలని కోరారు మార్చి ఆరవ తేదీన విజయవాడలో జరుగుతున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల శంఖారావాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# హోం గార్డ్స్‌కు వెల్ఫేర్ ఫండ్ చెక్కులు అందజేసిన

హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్



సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోనిహోంగార్డు కమాండెంట్ కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ హోంగార్డులకు సోమవారం అందజేశారు.హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం రూ. 60 వేల విలువైన చెక్కులను ఏడు మంది హోం గార్డ్స్ లకు అందజేశారు. మొత్తం 7 మందిలో ఇద్దరికి మ్యారేజ్ గ్రాంట్ క్రింద ఒక్కొక్కరికి రూ. 5 వేలు .5 మందికి మెడికల్ గ్రాంట్ క్రింద ఒక్కొక్కరికి రూ. 10 వేలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో హోంగార్డు డీఎస్పీ ప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

# పులి మురళి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సతీష్ అరోరా





సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:కూకట్పల్లి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ బిల్డర్ పులి మురళి జన్మదినం సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్అరోరా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలడుగు నాగేశ్వరరావు, మండవ రాధే శ్యామ్, అనిల్ నీంకర్, వట్టి ఉపేందర్ రెడ్డి, పి శ్రీనివాసరాజు, బైరోని లక్ష్మణ్, బి ఆర్ యస్ యూత్ అధ్యక్షుడు జన్ను సాయి శ్రీనివాస్, మోజెస్, నాని తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి స్థానికులు ధన్యవాదాలు



సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:ఉమ్మడి మూసాపేట్ డివిజన్ కబీర్ నగర్, అవంతి నగర్ తోట లో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా కబీర్ నగర్ నాళా స్లాబ్ మరియు అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ లో నిర్మితమైన షెడ్ ను పరిశీలించారు. కబీర్ నగర్ వాసుల చిరకాల స్వప్నం, నాళా స్లాబ్ పూర్తవడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలిపారు.అదేవిధంగా అవంతి నగర్ తోట కమ్యూనిటీ హాల్ నందు పలు కార్యక్రమాలకు ఉపయోగ పడే విధంగా షెడ్ నిర్మాణం చేపట్టి నందుకు కాలనీ వాసులు హర్షాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సి.హెచ్ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి తిరుపతి, నాగుల సత్యం, కబీర్ నగర్ అధ్యక్షులు జోసెఫ్, మోహన్ రెడ్డి, వెంకటేశ్వర్లు, బోడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకటేష్ కుటుంబానికి అండగా ఉంటాం

అనారోగ్యంతో వైస్సార్సీపీ వార్డు మెంబెర్ మృతి...

మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేలు

ఆర్థిక సహాయం అందజేసిన వైసీపీ మండల కన్వీనర్



సూర్య ఉదయం ప్రతినిధి :పెద్దకడుబూరు : మండల పరిధిలోని చిన్నకడబూరు గ్రామంలో వైస్సార్సీపీ సీనియర్ నాయకులు వార్డు మెంబెర్ కలగట్ల చిన్న వెంకటేష్ వయసు (56) సంవత్సరాలు ఆదివారం సాయంత్రం సమయంలో అనారోగ్యంతో చికిత్స పొందుతూ కర్నూలు అశ్విని ప్రైవేట్ ఆసుపత్రిలో మరణించడం జరిగింది...ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనర్ రాంమోహన్ రెడ్డి తక్షణమే చిన్నకడబూరు గ్రామానికి చేరుకొని మృతునికి నివాళులు అర్పించారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అధర్య పడొద్దు అండగా ఉంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు... అనంతరం మృతుని మట్టి ఖర్చుల నిమిత్తం 5000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేసారు... అంతేకాకుండా అదే గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు జాము జాముకయ్య 10 వేలు రూపాయలు హార్దిక సాయం అందజేశారు, కుటుంబానికి అన్ని విధాలు అండగా ఉంటామని కుటుంబానికి భరోసా కల్పించారు, ఈ కార్యక్రమంలోజాము పెద్ద ఆంజనేయ, మాధవరెడ్డి, కామయ్య,వైసీపీ నాయకులు ఉన్నారు.


# లక్ష్మి ప్రియా సిల్వర్ షోరూంను ఏమ్మెల్యే





సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్ పల్లి:కూకట్ పల్లి నియోజకవర్గం కె. పి. హెచ్.బి డివిజన్ 6వ పేజ్ లోని నూతనంగా ఏర్పాటు చేసిన లక్ష్మి ప్రియా సిల్వర్ షోరూంను ఏమ్మెల్యే మాధవరం కృష్ణారావు, మాజీ కార్పొరేటర్ మందడి శ్రీనివాస రావు తో కలిసి ప్రారంబించారు. అనంతరం 6వ ఫేస్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని స్వామి వారిని దర్శించుకొని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

# కోరువ అంజమ్మ దేవి దేవాలయానికి విరాళం అందజేత



కౌతాళంమార్చి2(సూర్యఉదయం):-కౌతాళం మండల కేంద్రంలో శివప్ప నగర్ లో ఎరుకల కుల దైవమైన కోరువ అంజమ్మ దేవి దేవాలయానికి వైసీపీ మండల కన్వీనర్ దేశాయి ప్రహ్లాద ఆచారి సోమవారం రూ. 15,000 విరాళంగా అందజేశారు. దేవాలయ అభివృద్ధి కార్యక్రమాలకు తన వంతు సహకారం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సమావేశంలో సర్పంచ్ పాల్ దినకర్, వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య, హైస్కూల్ మాజీ ఛైర్మన్ , పూజారి లింగన్న,రామకృష్ణ,రాము, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధం ఎఫెక్ట్ : హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమాన సర్వీసులు రద్దు

**ఇజ్రాయెల్- ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణంతో విమానాలపై తీవ్రప్రభావం**

**గల్ఫ్ నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 విమానాల సర్వీసు రద్దు**

**క్షిపణుల దాడులు తగ్గిన తర్వాతే ప్రారంభమవుతాయని వెల్లడి**



ఇజ్రాయెల్-ఇరాన్ దేశాల్లో యుద్ధ వాతావరణం ఏర్పడటంతో అంతర్జాతీయ విమానయాన రంగంపై తీవ్ర ప్రభావం పడింది. ఆదివారం కువైట్, అబుదాబీ, రియాద్, మస్కట్, షార్జా, బహ్రెయిన్, దమ్మామ్, జెడ్డా, మదీనా, దోహా, దుబాయ్ నగరాల నుంచి హైదరాబాద్‌కు రావాల్సిన 26 అంతర్జాతీయ విమాన సర్వీసులు ఆయా ఎయిర్‌పోర్టుల్లోనే ఆగిపోయాయి. ఉద్రిక్తత పరిస్థితులు : ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి గల్ఫ్ దేశాలకు రాకపోకలు సాగిస్తున్న ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు అర్ధాంతరంగా నిలిచిపోవడంతో శంషాబాద్ విమానాశ్రయంలో ప్రయాణికులు, వాహనాల రద్దీ భారీగా తగ్గింది. ఆయా దేశాల్లో ఉద్రిక్తత పరిస్థితులు తగ్గుముఖం పట్టిన తర్వాతనే గల్ఫ్ దేశాల విమాన సర్వీసులు పునఃప్రారంభం అవుతాయని ఎయిర్‌పోర్ట్ అధికారులు పేర్కొన్నారు. ఎయిరిండియా ట్వీట్ : ఐరోపా దేశాలకు వెళ్లాల్సిన ఆరు విమాన సర్వీసులను రద్దు చేసినట్లు ఎయిరిండియా ఎక్స్‌లో పోస్టు చేసింది. అమెరికా సహా ఐరోపాలోని కొన్ని దేశాలకు వెళ్లాల్సిన విమానాలను మిడిల్ ఈస్ట్‌లో ఉన్న ప్రత్యామ్నాయ గగనతల మార్గాల ద్వారా నడిపిస్తున్నామని తెలిపింది. అవి కూడా ఆలస్యంగా నడుస్తున్నాయని వెల్లడించింది. దుబాయ్, షార్జా విమానాలన్నింటినీ రద్దు చేసినట్లు స్పైస్‌జెట్ తెలిపింది. మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విమానయాన సంస్థలను సంప్రదించిన తర్వాతే ఎయిర్‌పోర్టుకు రావాలని దిల్లీ అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్స్‌లో పోస్టు చేసింది. యోగ క్షేమాల సమాచారం : మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రం కావడంతో హైదరాబాద్ ఆందోళన చెందుతోంది. ఉపాధి, ఉన్నత చదువులు, పుణ్యక్షేత్రాల సందర్శనకు ఆయా దేశాలకు వెళ్లిన తమ వారు క్షేమంగా తిరిగి వస్తారో లేదోనన్న ఆందోళన హైదరాబాద్ నగరంలోని సైదాబాద్, టోలీ చౌకి, పాతబస్తీ ప్రాంతాల్లోని బంధువులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. ఫోన్ చేసి వారి యోగక్షేమాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. గల్ఫ్ దేశాలతోపాటు ఇజ్రాయెల్, ఇరాన్ ప్రాంతాల్లో హైదరాబాద్‌కు చెందిన వ్యక్తులు వేల సంఖ్యలో ఉన్నారు. అమెరికన్ కాన్సులేట్ వద్ద భద్రత : యుద్ధం తీవ్రరూపు దాల్చడం, పలు విమాన సర్వీసులు రద్దు కావడం, గగనతలాన్ని మూసివేయడంతో అక్కడి వారు తమ తమ స్వదేశాలకు వెళ్లాలన్న మార్గాలు లేకుండా పోయాయి. ప్రస్తుతం యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో ఉన్నవారు బంకర్లలో తలదాచుకుంటున్నారు. ఆహారం, తాగునీటి నిల్వలు నిండుకుంటుండటంతో భయాందోళనలు ఎక్కువైపోతున్నాయి. హైదరాబాద్ నగరంలోని అమెరికన్ కాన్సులేట్, ఇతర విదేశీ కార్యాలయాల వద్ద పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. టూర్‌కు వెళ్లి చిక్కుకున్నారు : మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన పలువురు దుబాయిలో చిక్కుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు హైదరాబాద్‌కు చెందిన బంగారు నగలకు ఫైనాన్స్ చేసే ఓ కంపెనీ తమ బ్యాంకులో పని చేస్తున్న 340 మందిని నాలుగు రోజుల కిందట దుబాయి టూర్‌కు తీసుకెళ్లింది. అందులో 8 మంది మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన వారు ఉన్నారు. వారంతా షెడ్యూల్ ప్రకారం పర్యటన ముగించుకొని శనివారం స్వదేశానికి రావాల్సి ఉంది. కానీ ఇరాన్‌పై ఇజ్రాయిల్, అమెరికా దాడులతో దుబాయితో పాటు గల్ఫ్ దేశాలు తమ గగన తలాన్ని పూర్తిగా మూసేశాయి. దీంతో వారంతా ఎయిర్‌పోర్టులోనే చిక్కుకున్నారు. అనంతరం వారికి కంపెనీ ప్రతినిధులు హోటల్‌లో బస చేసేందుకు ఏర్పాటు చేశారు. అమెరికా కాన్సులేట్ వద్ద నిరసనలు : ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మరణ వార్తతో ఆదివారం పాకిస్థాన్ రణరంగంగా మారింది. ఖమేనీ మృతికి వ్యతిరేకంగా వందలాది మంది నిరసనకారులు కరాచీలో ఉన్న అమెరికా కాన్సులేట్ వద్దకు చేరుకొని పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టారు. అక్కడ తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో నిరసనకారులు, భద్రతా దళాల మధ్య చెలరేగిన ఘర్షణల్లో 10 మంది మరణించినట్లు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. 30 మందికిపైగా గాయపడినట్లు పేర్కొన్నాయి. మరోవైపు, ఖమేనీ మృతికి వ్యతిరేకంగా పాకిస్థాన్‌లోని పలు నగరాల్లో సైతం ఆందోళనలు చెలరేగాయి.

# ‘అబ్రహాం లింకన్’పై ఇరాన్ దాడి

## అంతా వట్టిదేనన్న అమెరికా సెంట్రల్ కమాండ్

**యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‌పై దాడి చేశామన్న ఇరాన్**



**ఇరాన్ ప్రకటనను ఖండించిన అమెరికా సెంట్రల్ కమాండ్**

**క్షిపణులు నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని స్పష్టీకరణ**

**మా ఆపరేషన్స్ యథాతథంగా కొనసాగుతున్నాయని వెల్లడి**

ఇరాన్ అగ్రనేత ఖమేనీ మరణానంతరం పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరాయి. ప్రతీకార చర్యల్లో భాగంగా అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక ‘యూఎస్ఎస్ అబ్రహాం లింకన్‘పై దాడి చేశామంటూ ఇరాన్ చేసిన ప్రకటనను అమెరికా సైన్యం తీవ్రంగా ఖండించింది. ఇరాన్ ఇస్లామిక్ రివెల్యూషనరీ గార్డ్ కార్ప్స్ చేసిన ఈ ప్రకటనలో ఏమాత్రం వాస్తవం లేదని, అది పచ్చి అబద్ధమని అమెరికా సెంట్రల్ కమాండ్ (జజుచీజూవీ) స్పష్టం చేసింది. తమ అగ్రనేత మరణానికి ప్రతీకారంగా అమెరికా యుద్ధ నౌకపై నాలుగు బాలిస్టిక్ క్షిపణులతో దాడి చేశామని ఇరాన్ ప్రచారం చేసుకుంది. అయితే, దీనిపై స్పందించిన అమెరికా సైన్యం ఓ ఫ్యాక్ట్ చెక్ విడుదల చేసింది. ఇరాన్ ప్రయోగించిన క్షిపణులు అబ్రహాం లింకన్ నౌక దరిదాపుల్లోకి కూడా రాలేదని, నౌకకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని తేల్చి చెప్పింది. ఇరాన్ ఉద్దేశపూర్వకంగా తప్పుడు ప్రచారం చేస్తోందని అమెరికా మండిపడింది. తమ నౌక పూర్తిగా సురక్షితంగా ఉందని, ఎప్పటిలాగే కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఇరాన్ నుంచి పొంచి ఉన్న ముప్పును ఎదుర్కోవడానికి, అమెరికా పౌరులను రక్షించడానికి తాము చేపట్టిన ఆపరేషన్లలో భాగంగా.. అబ్రహాం లింకన్ నుంచి యుద్ధ విమానాలు యథావిధిగా నింగిలోకి ఎగురుతున్నాయని స్పష్టం చేసింది. ఇరాన్ దాడులను, బెదిరింపులను తిప్పికొట్టేందుకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని పేర్కొంది.

# రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం

**కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ ఆగ్రహం**

**కాంట్రాక్టు సంస్థలపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రి నారాయణ**

**పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం**

**లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు పని చేయాలని వివరణ**



రాజధాని నిర్మాణ పనులు ఆలస్యం చేస్తున్నారంటూ కాంట్రాక్టు సంస్థలపై మంత్రి నారాయణ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో పర్యటించిన అయన నేలపాడులో నిర్మిస్తున్న గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్‌తో పాటు వివిధ నిర్మాణాలు పరిశీలించారు. పని చేయలేకపోతే వెళ్లిపోవాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులపై అసహనం వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లపై మంత్రి అసహనం: అంతేకాకుండా షాపూర్ జీ పల్లోంజీ కన్స్ట్రక్షన్ నిర్మాణ సంస్థకు చెందిన ఇద్దరు ప్రతినిధులను పంపించేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. సంస్థ యాజమాన్యం సీఎం చంద్రబాబుకు పనుల ఆలస్యంపై సంజాయిషీ ఇవ్వాలని మంత్రి స్పష్టం చేశారు. లక్ష్యాన్ని నిర్ధేశించుకున్నప్పుడు అందుకు తగ్గట్టు నిర్మాణ సంస్థలు పని చేయాలని తెలిపారు. అలా పనులు చేయకుంటే ప్రభుత్వపరంగా గట్టిగా అడిగి తీరుతామని వివరించారు. వైఎస్సార్సీపీ అమరావతిపై చేసే విమర్శలు అర్ధరహితమన్న మంత్రి నారాయణ, నిరాధార ఆరోపణలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని ఎద్దేవా చేశారు. ఉద్యోగులకు నిర్మిస్తున్న 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని వెల్లడించారు. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెట్టామని, గత ప్రభుత్వం మూడు ముక్కలాట ఆడకుండా ఉంటే ఈ పాటికి అన్నీ అందుబాటులోకి వచ్చేవని విమర్శించారు. రాజధాని నిర్మాణ పనుల్లో వేగం: గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనులు వేగం పుంజుకున్నాయని మంత్రి నారాయణ తెలిపారు. ఆదివారం ఏపీ రాజధాని అమరావతిలో ఏపీ జ్యుడీషియల్ అకాడమీ కార్యాలయ నిర్మాణ పనులకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ చేతులమీదుగా శంకుస్థాపన జరిగింది. ప్రస్తుతం హైకోర్టుకు సమీపంలో నిర్మించనున్న ఏపీ హైకోర్టు అతిథి గృహం, క్లబ్ భవనాల నిర్మాణాలకు సైతం శంకుస్థాపన చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తామన్న మంత్రి: రాబోయే 3 ఏళ్లలో పరిపాలనకు సంబంధించిన భవనాలు అందుబాటులోకి తెస్తామని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి అన్నారు. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తి చేస్తామని నారాయణ స్పష్టం చేశారు. “అమరావతి రాజధాని ప్రాంతంలో గెజిటెడ్ అధికారుల క్వార్టర్స్, గ్రూపు డి ఉద్యోగుల క్వార్టర్స్ కు సంబంధించి నిర్మాణ పనులు సాగుతున్నాయి. ఉద్యోగులకు నిర్మిస్తున్న మొత్తం 4,026 గృహాలు వివిధ దశల్లో ఉన్నాయి. మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాం. గత 3 నెలలో రాజధానిలో నిర్మాణం పనుల్లో వేగం పుంజుకుంది. రహదారులు పనులు 3 నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈసారి వర్షాకాలంలో నిర్మాణ పనులకు ఇబ్బంది లేకుండా భూగర్భ పనులను ముందుగానే పూర్తిచేస్తాం“

# విలువిద్య లో రాణించాలి

**నారాయణ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి**



**సూర్య ఉదయం ప్రతినిధి కర్నూలు :** విలువిద్య లో రాణించాలనీ నారాయణ స్కూలు ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి అన్నారు. గత నెల 20 నుంచి 22 వరకు కర్నూలు ఔట్ డోర్ స్టేడియం లో జిల్లా విలువిద్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉమ్మడి కర్నూలు జిల్లా స్థాయి విలువిద్య పోటీలలో ఏ క్యాంపు నారాయణ స్కూలు విద్యార్థులు తుంగని మమతశ్రీ అండర్ -13 లో సిల్వర్ మెడల్, తుంగని రూపాశ్రీ అండర్ -15 లో గోల్డ్ మెడల్ సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస రెడ్డి విద్యార్థులను అభినందిస్తూ మార్చి 11 నుంచి 13 వరకు నూజివీడు లో జరిగే రాష్ట్ర స్థాయి రాణించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ విలువిద్య పురాతన మైన క్రీడ అని, పూర్వం మానవులు వేట కొరకు ఉపయోగించే వారని, నవీన యుగంలో ఒలింపిక్స్ లో వాడుతున్నారన్నారు. ఇటీవల ఆంధ్ర నుంచి జ్యోతి సురేఖ, బొమ్మ దేవర ధీరజ్ ఒలింపిక్స్ లో రాణించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో నారాయణ స్కూలు పీ ఈ టి, ఉమ్మడి కర్నూలు జిల్లా విలువిద్య సంఘం కార్యదర్శి నాగరత్నమయ్య పాల్గొన్నారు

# ఈ వేసవిలో భానుడి భగభగలు - వడగాల్పుల ముప్పు

**ఆ 3 జిల్లాలకు ఐఎండీ హెచ్చరికలు**


**తెలంగాణతో పాటు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో**


**సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు**

**హైదరాబాద్, నల్గొండ, మహబూబ్‌నగర్‌లకు హెచ్చరికలు**

**వెల్లడించిన భారత వాతావరణ శాఖ**

దేశవ్యాప్తంగా ఈ ఏడాది వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని భారత వాతావరణ శాఖ ప్రకటించింది. అలాగే తెలంగాణ రాష్ట్రంలో కూడా తీవ్రత ఉండనుందని, పగలు, రాత్రి వేళల్లో సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని శనివారం విడుదల చేసిన వెదర్ ఔట్‌లుక్‌లో తెలిపింది. తెలంగాణలో మార్చి-మే నెలల మధ్య ఎండ తీవ్రతతో పాటు వడగాలులు వీచే రోజుల సంఖ్య ఎక్కువగానే ఉంది. అలాగే మార్చి నెలలో అధిక ఉష్ణోగ్రతలతో పాటుగా వర్షపాతం కూడా నమోదయ్యే అవకాశం ఉంది. దీని వల్ల వేడిగాలులు సాధారణ స్థితిలోనే నమోదవుతాయి. ఏప్రిల్ నుంచి మే నెల వరకు పగలు, రాత్రి వేళలో ఎక్కువ వేడి పరిస్థితులు ఉంటాయి. అప్రమత్తంగా ఉండాలని ఐఎండీ సూచనలు : తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ సరిహద్దు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉండే అవకాశాలున్నాయి. ఈ మేరకు హైదరాబాద్, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అధికారులు తాగునీటి సరఫరాలో లోటుపాట్లు లేకుండా, ప్రభుత్వం అన్ని విధాలుగా ఆరోగ్యపరమైన నిఘా ఏర్పాటు చేయాలని ఐఎండీ సూచించింది. అదే దేశవ్యాప్తంగా చూస్తే పశ్చిమ రాజస్థాన్, గుజరాత్, పంజాబ్, హరియాణా, తూర్పు ఉత్తర్‌ప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్, ఝార్ఖండ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, ఉత్తర కర్ణాటక, ఉత్తర తమిళనాడుతో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వడగాలుల ప్రభావం ఉంటుందని ఐఎండీ తెలిపింది. పొదుపుగా వాడండి : ప్రభుత్వ కార్యాలయాల్లో ఏసీలను 25 డిగ్రీల వద్దే నడుపుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సంవత్సరంలో వేసవిలో ఎండతో పాటుగా వడగాలుల బెడద తప్పదని వాతావరణ శాఖ ప్రకటించింది. ఈ సీజన్‌లో ప్రజలు కూలర్లు, ఏసీల వినియోగానికి పోటీ పడతారు. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్‌కార్డుదారులకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేస్తోంది. ఇంతకంటే ఒక్క యూనిట్ ఎక్కువైనా మొత్తం బిల్లు చెల్లించాలి. ప్రభుత్వం దీనిపై పొదుపు చర్యలు తీసుకుంటున్నప్పుడు ప్రజలు కూడా బాధ్యతగా ఉండాలి.



**వేసవిలో చిన్న చిట్కాలు పెద్ద లాభం :**

టీవీ అవసరం లేనప్పుడు రిమోట్‌తో కాకుండా పూర్తిగా పవర్ బంద్ చేయాలి. ఫోన్ ఛార్జింగ్ పూర్తయ్యాక ఛార్జర్‌ను ప్లగ్ నుంచి తీసేయాలి. మార్కెట్లో ఏసీలు, కూలర్లు, ఫ్రిడ్జ్‌లు, ఎల్ఈడీ బల్బులను 1 నుంచి 5 స్టార్లతో విక్రయిస్తారు. వీటిలో 5 స్టార్ రేటింగ్ ఉన్నవి వాడితే విద్యుత్ ఆదా అవుతుంది. ఫ్యాన్లను అవసరం ఉన్నప్పుడే వేసుకోవాలి. రిఫ్రిజిరేటర్‌లో దశలను కాలానుగుణంగా మార్చుకోవాలి. ఎల్ఈడీ బల్బులను వాడాలి. ఏసీలను 25 నుంచి 28 డిగ్రీల మధ్య నడుపుకోవాలి. ప్రస్తుతం మార్కెట్‌లో అనేక కంపెనీలు ఇన్వర్టర్, డ్యుయెల్ ఇన్వర్టర్ ఏసీలు లభ్యమవుతున్నాయి. వీటిలో మనం సెట్ చేసిన ఉష్ణోగ్రతకు రాగానే ఏసీలు ఆటోమెటిక్‌గా ఆఫ్ అవుతాయి. ఇలా బంద్ అవడం వల్ల విద్యుత్తు ఆదా అవుతుంది. వేసవికి ముందే ఏసీల ఫిల్టర్లను శుభ్రం చేయించుకోవాలి. ఏసీకి 2 నుంచి 5 గంటల వరకు టైమర్‌ను సెట్ చేసుకోవాలి.

# అనుమతులు 2 ఫ్లోర్లు... నిర్మాణం 5 ఫ్లోరు...

**- హైదర్ నగర్ రామ్ నరేష్ నగర్ లో అక్రమ నిర్మాణం**

**- నిర్మాణాలకు అనుమతులు అవసరం లేదా?**

**- అధికారుల మౌనం వెనుక లంచాలే కారణమా.?**

**- ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోరు ఎందుకని?**

**- జిహెచ్ఎంసి ఆదాయానికి భారీ గండికొడుతున్నది పట్టణ విభాగ అధికారులేనా?**



**సూర్య ఉదయం ప్రతినిధి, కూకట్‌పల్లి:** ఆల్విన్ కాలనీ సర్కిల్ (51) పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకీ పెరిగిపోతున్నాయి. హైదర్ నగర్ (243) డివిజన్ రామ్ నరేష్ నగర్ ప్రాంతం అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా కొనసాగుతున్నాయి. సరైన భవన అనుమతులు లేకుండా, వారికి తోచినట్టు సెబ్యాక్ నిబంధనలు పాటించకుండానే బహుళ అంతస్తుల నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతూన్నాయి. స్థానికులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు, టౌన్ ప్లానింగ్ విభాగానికి ఫిర్యాదులు చేసినా, అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణం కళ్ల ముందు కనిపిస్తున్నా అధికారులు మౌనం వహించడం అనేక అనుమానాలకు దారి తీస్తున్నాయి. అక్రమ నిర్మాణాల వెనుక మున్సిపల్ అధికారులకు భారీగా లంచాలు అందుతున్నాయనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. డబ్బు ఇస్తే చాలు, నిబంధనలు అక్కర్లేదు అన్నట్లు వ్యవహారం నడుస్తోందని స్థానికులు ఆరోపిస్తున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు, న్యాక్ ఇంజనీర్లు, చైన్ మెన్ లు కలిసి అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారా.? అన్న ప్రశ్నలు ప్రజల నుంచి వస్తున్నాయి. రామ్ నరేష్ నగర్ లో అనుమతులతో ఏకంగా 5 ఫ్లోర్ ల నిర్మాణం చేపట్టారు నిర్మాణాధరుడు. సరైన అనుమతులు లేకుండా నిర్మాణం జరుగుతుంటే అధికారులు లంచాలు తీసుకుని జిహెచ్ఎంసి ఆదాయానికి గండికోట్టి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కావున అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

# కొబ్బరి బోండం చెరకు రసం సమ్మర్‌లో ఏది బెస్ట్ డ్రింక్



వేసవి ఎండల్లో ఎటు చూసినా కొబ్బరి నీరు, చెరకు రసం బండ్లు కనిపిస్తాయి. ఈ రెండు పానీయాలు విభిన్న ఆరోగ్య లాభాలను అందిస్తాయి. కొందరు దాహం తీర్చుకోవడానికి నీటితో పాటు పండ్ల రసాలు, శీతల పానీయాలు తాగుతారు. అయప్పటికీ, వేసవిలో ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇచ్చేవారు కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలను ఎంచుకుంటారు. కూల్ డ్రింక్స్‌తో పోల్చితే ఈ రెండు శరీరానికి ఉత్తమం. అయినప్పటికీ, ఈ రెండిటిలో ఏది ఆరోగ్యానికి మేలు చేస్తుందో తెలుసుకోవాలి. ఈ పానీయాలు దాహాన్ని తీర్చడమే కాక, శరీరానికి అనేక పోషక ప్రయోజనాలను అందిస్తాయి. వేసవి ఎండలు మండుతున్నప్పుడు శరీరాన్ని చల్లగా, హైడ్రేటెడ్‌గా ఉంచుకోవడం అవసరం. కొబ్బరి నీరు, చెరకు రసం వంటి సహజ పానీయాలు దాహం తీర్చడమే కాక, ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. ఈ రెండింటిలో ఏది వేసవిలో ఉత్తమ ఎంపిక? పోషక విలువలు, ఆరోగ్య లాభాల ఆధారంగా విశ్లేషిద్దాం.

### కొబ్బరి నీరు..

కొబ్బరి నీరు (100 మి.లీ.) సుమారు 19 కేలరీలు కలిగి తక్కువ శక్తిని అందిస్తుంది. పొటాషియం (250 మి.గ్రా.), సోడియం (45 మి.గ్రా.), మెగ్నీషియం (25 మి.గ్రా.) వంటి ఎలక్ట్రోలైట్‌లు సమృద్ధిగా ఉంటాయి. చక్కెర 3-4 గ్రాములు మాత్రమే కలిగి బరువు నిర్వహణ, మధుమేహం ఉన్నవారికి అనుకూలం. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్స్ కొద్దిగా ఉండి జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మూత్రపిండాల ఆరోగ్యం, రక్తపోటు నియంత్రణకు తోడ్పడుతుంది. వేసవిలో చెమటతో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. చర్మాన్ని తేమగా, ప్రకాశవంతంగా ఉంచుతుంది. కార్బోహైడ్రేట్స్ (3.7 గ్రా.) తక్కువగా ఉండటం వల్ల త్వరిత శక్తి అందించదు.

### చెరకు రసం..

చెరకు రసం (100 మి.లీ.) సుమారు 70-80 కేలరీలు అందిస్తుంది. సహజ చక్కెరలు (13-15 గ్రాములు) ఎక్కువగా ఉండి తక్షణ శక్తిని అందిస్తాయి. ఇనుము (0.4 మి.గ్రా.), కాల్షియం (11 మి.గ్రా.), పొటాషియం (150 మి.గ్రా.) కలిగి రక్త ఆరోగ్యం, రోగనిరోధక శక్తికి సహాయపడుతుంది. యాంటీఆక్సిడెంట్స్, విటమిన్ బి కాంప్లెక్స్ కొద్దిగా ఉంటాయి. వేసవిలో అలసట నివారించడానికి రిఫ్రెష్‌మెంట్ డ్రింక్‌గా ప్రాచుర్యం. అధిక చక్కెర కంటెంట్ రక్తంలో గ్లూకోస్ స్థాయిలను పెంచుతుంది. మధుమేహం, కేలరీలు పరిమితం చేసేవారికి అనుచితం. అతిగా తీసుకుంటే బరువు పెరుగుటకు కారణమవుతుంది. నీటి శాతం (90%) ఎక్కువగా ఉండి హైడ్రేషన్‌కు తోడ్పడుతుంది.

### పోషకాల్లో ఏది బెస్ట్..?

కొబ్బరి నీరు అధిక ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 600-700 మి.గ్రా., సోడియం 45 మి.గ్రా.) కలిగి శారీరక శ్రమ, వేడి వాతావరణంలో కోల్పోయిన ద్రవాలను త్వరగా పునరుద్ధరిస్తుంది. తక్కువ చక్కెర (11 గ్రా./కప్పు), కేలరీలు (45 కేలరీలు/కప్పు) కలిగి బరువు నియంత్రణకు అనువైనది. చెరకు రసం నీటి శాతం (90%) ఎక్కువగా ఉన్నప్పటికీ, తక్కువ ఎలక్ట్రోలైట్‌లు (పొటాషియం 200-300 మి.గ్రా., సోడియం 10-20 మి.గ్రా.) కలిగి హైడ్రేషన్‌లో కొంత నెమ్మదిగా పనిచేస్తుంది. అధిక చక్కెర (30-40 గ్రా./కప్పు), కేలరీలు (150-200 కేలరీలు/కప్పు) కలిగి త్వరిత శక్తిని అందిస్తుంది. మధుమేహం ఉన్నవారికి రక్త గ్లూకోస్ స్థాయిలు పెరిగే ప్రమాదం ఉంది.

### ఎవరికి ఏది సరిపోతుంది?

కొబ్బరి నీరు రోజువారీ హైడ్రేషన్, తక్కువ చక్కెర అవసరమైనవారికి, మధుమేహం ఉన్నవారికి, బరువు తగ్గాలనుకునేవారికి ఉత్తమం. శారీరక శ్రమ తర్వాత ఎలక్ట్రోలైట్‌లను పునరుద్ధరించడానికి అనువైనది. చెరకు రసం చురుకైన వ్యక్తులకు, అలసట సమయంలో త్వరిత శక్తి కోరుకునేవారికి అనుకూలం. అధిక చక్కెర కారణంగా వారానికి 3-4 సార్లు పరిమితంగా తీసుకోవడం మంచిది. రోడ్డు పక్కన తయారయ్యే చెరకు రసం విషయంలో పరిశుభ్రతపై శ్రద్ధ అవసరం.

# ఖాళీ కడుపుతో అరటిపండు ఇలా తింటే ఎవ్వరికీ తెలియని లాభాలు బోలెడు






అన్ని కాలాలు, అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే ఫ్రూట్ అరటి పండు. అందుకే దీనిని పేదవాడి యాపిల్ అని కూడా అంటారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు అందించే అద్భుత ఫలం అరటి పండు. అయితే, అరటి పండును కొన్ని రకాల పదార్థాలను కలిపి తినటం వల్ల ఎవరూ ఊహించని ఫలితాలు ఉన్నాయని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఖాళీ కడుపుతో అరటి పండు నల్ల మిరియాలు కలిపి తినటం వల్ల బోలెడన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది. అరటి పండ్లలో ట్రిప్టోఫోన్ అనే ఎమైనో ఆసిడ్ ఉంటుంది. ఇది సెరిటోనిన్ ఉత్పత్తికి దోహదం చేస్తుంది. మిరియాలు మానసిక అలసటను తగ్గిస్తాయి. ఒత్తిడిని దూరం చేస్తాయి. నల్ల మిరియాల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. అరటితో కలిపి తింటే చర్మానికి కావాల్సిన పోషణ లభిస్తుంది.ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి. ఖాళీ కడుపుతో అరటి పండు-మిరియాలు కలిపి తింటే జీర్ణ సమస్యలు దూరం అవుతాయి. అరటిలోని ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. నల్ల మిరియాల్లోని పోషకాలు గ్యాస్ట్రిక్ రసాలను ప్రేరేపిస్తాయి. దీంతో జీర్ణ సమస్యలు తగ్గుతాయి. అరటి, మిరియాలు కలిపి తినడం వల్ల ఇమ్యూనిటీ పెరుగుతుంది. వీటిలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ సి పుష్కలంగా ఉంటాయి. ఇవి వ్యాధినిరోధకశక్తిని పెంచుతాయి.నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. నల్ల మిరియాల్లో పెపైరిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది జీవక్రియ రేటు పెంచుతుంది. నల్ల మిరియాలు తింటే కొవ్వు సులువుగా విచ్ఛిన్నం అవుతుంది. అరటి-మిరియాలు కలిపి తింటే బరువు తగ్గొచ్చు. అరటిలోని ఫైబర్ జీర్ణ సమస్యలను దూరం చేస్తుంది. నల్ల మిరియాలు జీర్ణ స్రావాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది.అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి లు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. అరటిపండ్లు తింటే కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటిపండ్లు- మిరియాలు కలిపి తింటే శరీరానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లను అందిస్తాయి. బాడీ డీటాక్సిఫికేషన్‌లో సాయపడతాయి. అరటి పండ్లు-మిరియాలు కలిపి తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గుతాయి. మిరియాలు ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతాయి. దీంతో డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది.అరటి పండు- మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడు తుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు. అరటి పండు మిరియాలు కలిపి తీసుకుంటే బరువు తగ్గేందుకు అవకాశం లభిస్తుంది. ఖాళీ కడుపుతో ఈ రెండిటీని కలిపి తీసుకుంటే ఊబకాయం సమస్య ఉండదు. అరటి-మిరియాలు కలిపి తీసుకుంటే మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. అరటి తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఉత్సాహంగా ఉండొచ్చు.



# మజ్జిగలో ఇది ఒక్కస్పూన్ కలుపుకొని తాగితే చాలు బొడ్డు చుట్టూ కొవ్వు కొవ్వొత్తిలా కరగాల్సిందే



మజ్జిగ శరీర వేడిని తగ్గించి బాడీని చల్లబరుస్తుంది. మజ్జిగ దాహాన్ని తీర్చడమే కాకుండా శరీరానికి అవసరమయ్యే సోడియం, క్యాల్షియంను అందిస్తుంది. ఇవి శరీరానికి శక్తిని అందించి రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అనేక అనారోగ్య సమస్యల నుంచి దూరంగా ఉంచుతాయి. దీంతో ఆరోగ్యం మెరుగుపడుతుంది. అయితే, ఇన్ని లాభాలున్న మజ్జిగను అల్లంతో కలిపి తీసుకుంటే రెట్టింపు లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం.. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు. ఒక గ్లాస్ మజ్జిగలో 1 టీస్పూన్ అల్లం రసం కలిపి, కొద్దిగా జీలకర్ర పొడి, నిమ్మరసం వేసి మిక్స్ చేయాలి. చల్లగా తాగితే మరింత లాభదాయకం అంటున్నారు ఆరోగ్యనిపుణులు. వేసవిలో మజ్జిగ ఒక గొప్ప పానీయం అంటున్నారు. ఇది లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలతో నిండి ఉందని చెబుతున్నారు.

### 1 / 5

అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి. అల్లం మజ్జిగ వేసవిలో శరీర ఉష్ణోగ్రతను తగ్గించడానికి సహాయపడుతుంది. డీహైడ్రేషన్ సమస్యలు నివారించడంలో ఇది మంచి శీతల పానీయం. మజ్జిగలో ప్రోబయాటిక్స్ ఉండటంతో జీర్ణవ్యవస్థ బలపడుతుంది. అల్లం కలిపి తాగితే అజీర్ణం, గ్యాస్ సమస్యలు తగ్గుతాయి.

### 2 / 5

అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది. అల్లంలో యాంటీ-ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉండటంతో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. వేసవికాలంలో ఇన్‌ఫెక్షన్లను నివారించడంలో ఇది సహాయపడుతుంది. మజ్జిగ శరీరాన్ని హైడ్రేట్‌గా ఉంచే మంచి సహజ పానీయం. వేసవిలో డిహైడ్రేషన్ గా ఉన్నప్పుడు ఇది తాగడం చాలా మంచిది.

### 3 / 5

అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది. అల్లం మజ్జిగ పొట్టలో మంటను తగ్గిస్తుంది. ఇది గ్యాస్, గ్యాస్ట్రిక్ సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది. మజ్జిగ తక్కువ కేలరీలతో ఉండటంతో బరువు తగ్గే వారికి ఇది మంచి ఎంపిక. అల్లం మెటబాలిజాన్ని పెంచి కొవ్వు కరిగించడంలో సహాయపడుతుంది.

### 4 / 5

పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు. పాలతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు, కేలరీలు తక్కువగా ఉంటాయి. కానీ, ఇది ప్రోటీన్, కాల్షియం ఎక్కువగా వుంటుంది. అంతే కాకుండా, మజ్జిగలో సోడియం, పొటాషియం, భాస్వరం, విటమిన్లు తక్కువ మొత్తంలో ఉంటాయి. మిక్సర్ జార్‌లో కొద్దిగా పెరుగు వేసి, చిన్న అల్లం ముక్కను మెత్తగా కోసి, అవసరమైనంత ఉప్పు వేసి బాగా గ్రైండ్ చేసుకోవాలి. తర్వాత ఒక గ్లాసులోకి తీసుకుని తాగాలి. అవసరమైతే, జీలకర్ర పొడిని కలుపుకోవచ్చు.

# ఫ్రీజ్‌లో తరచుగా ఐస్ పేరుకుపోతుందా ఇలా తొలగించండి బెస్ట్ ట్రిక్స్



వేసవి కాలంలో రిఫ్రిజిరేటర్ల వాడకం మరింత పెరిగింది. నీటిని చల్లబరచడానికి రిఫ్రిజిరేటర్‌ను సాధారణంగా ఉపయోగిస్తారు. కానీ మీ ఫ్రిజ్ కొంచెం పాతదైతే, దాని ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవచ్చని మీరు చాలాసార్లు గమనించి ఉంటారు. ఈ సమస్య చాలా సాధారణం. కానీ ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయినప్పుడు దానిని తొలగించడం కష్టమవుతుంది. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం. సాధారణంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోవడం చూస్తూనే ఉంటాము. ఇలాంటి సమస్య ఎక్కువగా పాత రిఫ్రిజిరేటర్లలో కనిపిస్తుంది. అధికంగా మంచు పేరుకుపోవడం వల్ల, రిఫ్రిజిరేటర్ స్థలం తగ్గుతుంది. అందుకే ఇంట్లో రిఫ్రిజిరేటర్‌లో మంచు పేరుకుపోవడం సమస్యను ఎలా పరిష్కరించవచ్చో తెలుసుకుందాం.గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి. గోరువెచ్చని నీటిని వాడండి: డీఫ్రాస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయడానికి మీరు రిఫ్రిజిరేటర్‌లో వెచ్చని నీటిని ఉంచవచ్చు. ఆవిరి బయటకు వెళ్ళినప్పుడు మంచు కరగడం ప్రారంభమవుతుంది. ఒక బకెట్, కుండ లేదా పాన్‌లో వేడి నీటిని నింపి, ఫ్రీజర్ కంపార్ట్‌మెంట్‌లో ఉంచి తలుపు మూసివేయండి.డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి. డీఫ్రాస్ట్ డ్రెయిన్ శుభ్రం చేయడం మర్చిపోవద్దు: చాలా రిఫ్రిజిరేటర్ల ఉపరితలంపై ఒక డ్రెయిన్ ఉంటుంది. అది రిఫ్రిజిరేటర్ నుండి మురికి నీటిని బయటకు పంపుతుంది. ఈ గొట్టం మూసుకుపోతే మీ రిఫ్రిజిరేటర్‌లో ఎక్కువ మంచు పేరుకుపోవచ్చు. దీన్ని నివారించడానికి ప్రతిరోజూ రిఫ్రిజిరేటర్‌ను శుభ్రం చేస్తూ ఉండండి. అలాగే మురికిని తొలగించండి. మంచును కరిగించడానికి మీరు రిఫ్రిజిరేటర్ తలుపు తెరిచి ఉంచవచ్చు. కానీ శుభ్రం చేసే ముందు ఫ్రిజ్ మెయిన్ స్విచ్ ఆఫ్ చేయండి.మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు. మంచును కరిగించడానికి హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించడం: మంచును కరిగించడానికి ఫ్యాన్ లేదా హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించండి. మీ ఇల్లు వెచ్చగా ఉంటే గాలి మంచును కరిగించడానికి సహాయపడుతుంది. మంచును త్వరగా కరిగించడానికి మీరు ఫ్రీజర్ లోపల హెయిర్ డ్రైయర్‌ని ఉపయోగించవచ్చు.ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి. ఫ్రీజర్ తలుపు మూసి ఉంచండి: మీ ఫ్రీజర్‌లో అవసరమైన దానికంటే ఎక్కువ మంచు పేరుకుపోతుంటే దానిలో ఎక్కువ తేమ పేరుకుపోయి ఉండవచ్చు. బయటి నుండి తేమ రిఫ్రిజిరేటర్‌లోకి ప్రవేశించకుండా నిరోధించడానికి పగటిపూట రిఫ్రిజిరేటర్‌ను వీలైనంత తక్కువగా తెరవండి. తరచుగా ఫ్రిజ్ తెరవడం వల్ల వెచ్చని గాలి లోపలికి వస్తుంది. ఇది లోపల ఉన్న చల్లని గాలితో కలిసి తేమను సృష్టిస్తుంది. తరువాత అది మంచుగా మారుతుంది. అందుకే అవసరమైనప్పుడు మాత్రమే ఫ్రిజ్ తెరవండి. అలాగే ఫ్రీజర్‌లో సరైన ఉష్ణోగ్రతను సెట్ చేయండి. మీ ఫ్రీజర్ చాలా చల్లగా ఉంటే దాని ఉష్ణోగ్రతను తక్కువ స్థాయికి సెట్ చేయండి.ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది. ఫ్రీజర్‌ను ఖాళీగా ఉంచవద్దు: ఫ్రీజర్‌ను ఎప్పుడూ ఖాళీగా ఉంచవద్దు. దానిలో ఒక పాన్ నీరు లేదా ఏదైనా ఇతర అవసరమైన వస్తువులను ఉంచండి. ఎందుకంటే ఫ్రీజర్ ఖాళీగా ఉండి ఫ్రీజర్ నడుస్తుంటే దాని చల్లని గాలి స్వయంచాలకంగా ఫ్రీజర్‌లో ఐస్ పేరుకుపోయేలా చేస్తుంది.

# చిన్నచూపు చూసేరు మందులకన్నా పవర్‌ఫుల్ బ్రహ్మాస్త్రం కాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు సైతం పరారే



వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు..వెల్లుల్లిలో అనేక ఔషధ గుణాలు దాగున్నాయి.. అందుకే.. దీన్ని పవర్‌ఫుల్ మసాలా దినుసుగా పేర్కొంటారు.. వెల్లుల్లి రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. ఇది గ్లూకోజ్ స్థాయిలను అదుపులో ఉంచడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లిని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏంటి.. ఆయుర్వేద నిపుణులు ఏం చెబుతున్నారు.. ఈ వివరాలను తెలుసుకోండి.. ఎన్నో పోషకాలు దాగున్న వెల్లుల్లిని రోజూ తినడం వల్ల మన రోగనిరోధక శక్తి బలపడుతుంది. ఇది కాలానుగుణ వ్యాధుల నుండి మనల్ని రక్షిస్తుంది. ఎందుకంటే వెల్లుల్లిలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మీ రెగ్యులర్ డైట్‌లో వెల్లుల్లిని చేర్చుకోవడం వల్ల కలిగే అద్భుతమైన ప్రయోజనాలు ఏంటో తెలుసుకోండి.వెల్లుల్లిలో ఉండే అల్లిసిన్ ఆరోగ్యానికి మంచిది. వెల్లుల్లిని మన ఆహారంలో చేర్చుకోవడం వల్ల శరీరానికి ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు చేకూరుతాయి.. ఇది జలుబు, దగ్గు నుండి ఉపశమనాన్ని అందిస్తుంది. ఇది వైరల్, ఫంగల్ ఇన్ఫెక్షన్లతో పోరాడే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది.. అనేక ఆరోగ్య సమస్యల నుంచి మనల్ని రక్షిస్తుంది. వెల్లుల్లి మన గుండె ఆరోగ్యానికి కూడా మంచిది. ఎందుకంటే ఇది రక్తంలో చెడు కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గిస్తుంది.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిని పెంచుతుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులు వెల్లుల్లిని తీసుకోవాలి.. ఎందుకంటే ఇది చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతుంది. ఇది రక్తం గడ్డకట్టడాన్ని నివారించడానికి కూడా సహాయపడుతుంది. వెల్లుల్లి తినడం వల్ల కలిగే శోథ నిరోధక లక్షణాలు ప్రాణాంతక వ్యాధుల నుండి రక్షిస్తాయి. ఆర్థరైటిస్, డయాబెటిస్, కీళ్ల నొప్పులు ఉన్నవారు ముఖ్యంగా వెల్లుల్లిని తమ ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. కణ నష్టం నుండి రక్షిస్తుంది. ఆక్సీకరణ నష్టాన్ని కూడా నివారిస్తుంది. ఇది క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులతో కూడా పోరాడుతుంది. వెల్లుల్లి జీర్ణ ఆరోగ్యానికి మంచిది. ఇది జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటుంది. ఇది ఆరోగ్యకరమైన ప్రేగు కదలికలకు మద్దతు ఇస్తుంది. ఇది కడుపులో గ్యాస్, అజీర్ణాన్ని తగ్గిస్తుంది. ఇది మంచి డీటాక్స్ లాగా పనిచేస్తుంది. వెల్లుల్లి యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంది. చర్మ సమస్యలు, మొటిమలతో పోరాడుతుంది. ముఖం మీద ముడతలు తొలగిపోతాయి. వెల్లుల్లి వినియోగం జీవక్రియ రేటును పెంచుతుంది.

సూర్య ఉదయం
తెలుగు దిన పత్రిక
మంగళవారం 03 - 03 - 2026

# పార్కిన్సన్స్ ప్రాణాంతకమా?




పార్కిన్సన్స్ వ్యాధి శరీర అవయవాల కదలికలకు సంబంధించిన రుగ్మతల విభాగంలోకి చేరుతుంది. శరీర భాగాలు అప్రయత్నంగా వణకడం (ట్రెమర్స్), పట్టేసినట్టు ఉండటం (స్టిఫ్‌నెస్), కదలికలు నెమ్మదించడం (స్లోనెస్), శరీరం పట్టుతప్పడం (ఇంబాలెన్స్) లాంటివి పార్కిన్సన్స్ ప్రధాన లక్షణాలు. అయితే ఇవి మాత్రమే కాకుండా ఈ వ్యాధిలో ఇతర లక్షణాలు కూడా కనిపిస్తాయి. వీటిని నాన్‌మోటార్ లక్షణాలుగా పేర్కొంటారు. జ్ఞాపకశక్తి సమస్యలు, మానసిక సమస్యలు, కుంగుబాటు, ఆందోళన, మతిభ్రమించడం (సైకోసిస్), నిద్ర సంబంధ సమస్యలు, మూత్ర సమస్యలు, మలబద్ధకం, వాసన లోపించడం, అతిగా చెమట పట్టడం, తిమ్మిర్లు (నంబ్‌నెస్), నొప్పి మొదలైనవి ఉంటాయి. సాధారణంగా 50 ఏండ్లు దాటిన వాళ్లకే పార్కిన్సన్స్ వస్తుంది. అయితే, యువకులు, కౌమార వయసువారికి కూడా ఇది రావొచ్చు. 30 ఏళ్ల లోపు వస్తే యంగెస్ట్ ఆన్‌సెట్ ఆఫ్ పార్కిన్సన్స్ డిసీజ్ అని, 20 లోపే వస్తే జువనైల్ పార్కిన్సన్స్ డిసీజ్ అని పిలుస్తారు. ఏ వయసు వారికైనా ఇది రావచ్చు. కాకపోతే యువతలో ఈ వ్యాధి తలెత్తడానికి జన్యుపరమైన కారణాలు ప్రధానంగా ఉంటాయి. చికిత్స ఉన్నప్పటికీ పార్కిన్సన్స్‌ను పూర్తిగా నయం చేయలేం. పైగా జీవిత కాలం పాటు చికిత్స అవసరమవుతుంది. ఈ వ్యాధికి ఇప్పుడు మందులు, ఇంజెక్షన్లు, సర్జరీ లాంటి వివిధ రకాలైన ప్రభావవంతమైన చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇంకో విషయం%ొ% పార్కిన్సన్స్ వ్యాధి ప్రాణాంతకం కాదు. అయితే శరీరాన్ని ఇది అచేతనం చేస్తుంది. రోజువారీ పనులు, జీవన నాణ్యత మీద పార్కిన్సన్స్ ప్రభావం చూపుతుంది. అయితే, పార్కిన్సన్స్ బాధితుల జీవిత కాలం మాత్రం సాధారణ మనుషుల్లానే ఉంటుంది.

# ఈ చిట్కాలు పాటిస్తే మహిళలు నొప్పుల నుంచి ఈజీగా తప్పించుకోవచ్చు



పురుషులతో పోలిస్తే.. మహిళల్లో నొప్పులు ఎక్కువగా కనిపిస్తుంటాయి. వెన్నునొప్పి, కీళ్లనొప్పులు, మైగ్రేన్, నెలసరి సమయంలో వచ్చే నొప్పులు వారిని విపరీతంగా వేధిస్తుంటాయి. ఒక సర్వే ప్రకారం.. ప్రతి వందమందిలో దాదాపు 45 మంది మహిళలు ఏదో ఒక దీర్ఘకాలిక నొప్పితో బాధపడుతుంటారట. అయితే, కొన్ని ఇంటి చిట్కాలు, స్వీయ సంరక్షణ చర్యల ద్వారా ఆయా నొప్పుల నుంచి ఉపశమనం పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

### కీళ్ల నొప్పులు

జన్యుపరమైన సమస్యలు, హార్మోన్లలో హెచ్చుతగ్గులు, మానసిక ఒత్తిడి.. మహిళలను కీళ్లనొప్పుల బారిన పడేస్తాయి. శరీరంలో యూరిక్ యాసిడ్ ఎక్కువైనా, క్యాల్షియం, విటమిన్ డి తగ్గినా.. ఈ సమస్య తీవ్రం అవుతుంది. యూరిక్ యాసిడ్‌ను తగ్గించడంలో వెల్లుల్లి అద్భుతంగా పనిచేస్తుంది. కీళ్లనొప్పులతో బాధపడేవారు ఉదయం ఖాళీ కడుపుతో మూడు నుంచి నాలుగు వెల్లుల్లి రెబ్బలు తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే 'కర్కుమిన్' కూడా సహజసిద్ధమైన నొప్పి నివారిణి. గ్లాసు గోరువెచ్చని పాలలో ఒక చెంచా పసుపు కలిపి తాగితే.. కీళ్ల నొప్పులు తగ్గుతాయి.


### మైగ్రేన్‌జి

పురుషుల కన్నా.. మహిళలు తరచుగా తలనొప్పికి గురయ్యే అవకాశం మూడు రెట్లు ఎక్కువ. రుతుస్రావం, హార్మోన్లలో హెచ్చుతగ్గులు, జీవనశైలి, ఒత్తిడి ఇందుకు కారణం. 93% మంది ప్రజల్లో తలనొప్పికి కారణం.. ఒత్తిడేనని తేలింది. డ్రైఫ్రూట్స్ పెయిన్ కిల్లర్స్‌లా పనిచేస్తాయి. జీడిపప్పు, బాదం, పిస్తా లాంటివి తీసుకోవడం ద్వారా తల నొప్పిని తగ్గించుకోవచ్చు. మైగ్రేన్‌తో ఎక్కువగా ఇబ్బంది పడేవారు.. క్రమం తప్పకుండా పుదీనా తీసుకోవడం మంచిది. అల్లంలోనూ తలనొప్పిని తగ్గించే లక్షణాలు ఉంటాయి. డీహైడ్రేషన్ కూడా తీవ్రమైన తలనొప్పిని కలిగిస్తుంది. కాబట్టి, కీరదోస వంటివి ఆహారంలో చేర్చుకోవాలి.

### నెలసరి నొప్పులు

పీరియడ్ హెల్త్ స్టడీ ప్రకారం.. దేశంలోని 83% మంది మహిళలు నెలసరి నొప్పితో బాధపడుతున్నారట. వీరిలో 10శాతం మందిలో నొప్పి తీవ్రంగా ఉంటూ.. రోజువారీ పనులు కూడా చేసుకోలేక పోతున్నారట. ఇలాంటివారు నెలసరి సమయంలో దుంపకూరలతోపాటు అల్లం ఎక్కువగా తీసుకోవాలి. అల్లంలో ఉండే వైద్య గుణాలు, యాంటి ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు.. కడుపులో కలిగే ఇబ్బందిని కంట్రోల్ చేస్తాయి. పెరుగు, ఎండుద్రాక్షలను కలిపి తీసుకోవడం ద్వారా నెలసరి నొప్పుల నుంచి బయటపడొచ్చు. సోంపు గింజల్ని నమిలినా, వాటిని నీటిలో మరిగించి తాగినా నెలసరి నొప్పులు తగ్గుతాయి.

# పుట్టుకతో థైరాయిడ్ సమస్య



మా పాపకు పుట్టిన రోజే జాండిస్ ఉంది. చికిత్స చేయించాం. మూడు వారాలు గడిచినా తగ్గలేదు. డాక్టర్ దగ్గరికి తీసుకెళ్తే కొన్ని పరీక్షలు చేశారు. థైరాయిడ్ సమస్య ఉందని నిర్ధారించారు. పాపకు జీవితాంతం థైరాయిడ్ మందు వాడాలని చెప్పారు. నెల వయసు బిడ్డకు థైరాయిడ్ సమస్య వస్తుందా? జీవితాంతం మందులు వాడితే సైడ్ ఎఫెక్ట్స్ ఏమైనా ఉంటాయా? మీరు చెప్పినదాన్ని బట్టి మీ బిడ్డకు పుట్టుకతోనే థైరాయిడ్ హార్మోన్‌లో లోపం ఉంది. దీనిని హైపోథైరాయిడిజం అంటారు. వెయ్యి మంది శిశువుల్లో ఒకరు ఈ సమస్య బారినపడుతుంటారు. థైరాయిడ్ సమస్యను తొందరగా గుర్తించిన వైద్యుడిని అభినందించాలి. కామెర్ల వ్యాధి రెండు, మూడు వారాలు గడిచినా తగ్గనప్పుడు.. అది పుట్టుకతో సాధారణంగా వచ్చిన కామెర్ల వ్యాధా? లేక వేరే ఇబ్బందులు ఏవైనా ఉన్నాయేమో తెలుసుకునేందుకు పరీక్షలు చేస్తారు. వాటిలో ముఖ్యమైంది థైరాయిడ్ పరీక్ష. హైపోథైరాయిడిజంతో బాధపడే పిల్లల్లో థైరాయిడ్ హార్మోన్ తక్కువగా ఉండటం వల్ల శారీరక, మానసిక ఎదుగుదల పూర్తిగా జరగదు. కాబట్టి భవిష్యత్‌లో మీ బిడ్డకు ఇబ్బందులు రావొచ్చు. కానీ, సకాలంలో వైద్యుడు ఆ సమస్యను గుర్తించడం, సరైన చికిత్స జరగడం వల్ల మీ బిడ్డకు శారీరక, మానసిక వైకల్యం కలగదు. ఈ సమస్య జీవితాంతం ఉంటుంది. కాబట్టి ఎప్పుడూ మందులు వాడుతూ ఉండాలి. శరీరంలో ఉండాల్సిన హార్మోన్ లేకపోవడం వల్ల దానిని మందుల రూపంలో అందిస్తున్నారు. కాబట్టి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవు.

# మెగ్నీషియం.. మెగా ప్రయోజనం!



మారుతున్న జీవనశైలి.. మనిషిని మంచాన పడేస్తున్నది. అవసరమైన పోషకాలు లేక.. శరీరం రోగాల పుట్టగా మారుతున్నది. చీటికీమాటికీ ఇన్ఫెక్షన్ల బారిన పడుతున్నది. ముఖ్యంగా, 'మెగ్నీషియం' లోపంతో నవతరం తీవ్రంగా ఇబ్బంది పడుతున్నది. రోజువారీ జీవితంలో కీలకపాత్ర పోషించే మెగ్నీషియం.. మనిషి శరీరంలో జరిగే సుమారు 300 రకాల రసాయనిక చర్యల్లో కీలకపాత్ర పోషిస్తుంది. అలాంటి మెగ్నీషియం లోపిస్తే.. తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ లెక్కల ప్రకారం.. ప్రతిరోజూ పురుషులకు 400 మి.గ్రా., మహిళలకు 300 మి.గ్రా. మెగ్నీషియం అవసరమవుతుంది. రోజువారీగా తీసుకునే ఆహారం ద్వారా ఇది శరీరానికి అందుతుంది. అయితే, శరీరానికి తగినంత మెగ్నీషియం అందకపోతే.. మనిషిలో అనేక లక్షణాలు కనిపిస్తాయి. వీటిని ముందుగానే గుర్తించి, వైద్యుణ్ని సంప్రదిస్తే మంచిది. శరీరంలో మెగ్నీషియం తగినంత పరిమాణంలో ఉంటేనే.. హృదయ స్పందనలు సక్రమంగా సాగుతాయి. లేకుంటే.. హార్ట్‌రేట్ రూటు మారుతుంది. గుండె దడగా అనిపిస్తుంది. ఊపిరి పీల్చుకోవడంలోనూ ఇబ్బంది కలుగుతుంది. వికారంగా అనిపించినా, ఆకలి లేకపోయినా.. మీ శరీరంలో మెగ్నీషియం లోపం ఉన్నట్టే! జీర్ణాశయం సజావుగా పనిచేయడంలోనూ మెగ్నీషియం పాత్ర ఉంటుంది. శరీరంలో మెగ్నీషియం తగ్గితే.. జీర్ణ సమస్యలకు దారితీస్తుంది. శరీరంలో తగినంత మెగ్నీషియం లేకుంటే.. కంటి సమస్యలూ చుట్టుముడతాయి. కళ్ల మంట, కళ్ల నుంచి నీరుకారడం లాంటి సమస్యలు కనిపిస్తాయి. కండరాల ఆరోగ్యం, పనితీరులో మెగ్నీషియం కీలకంగా వ్యవహరిస్తుంది. ఇది శరీరంలో తగినంతగా లేకపోతే తీవ్రమైన కండరాల నొప్పి, తిమ్మిరి వేధిస్తాయి. మెగ్నీషియం లోపం.. మనిషికి నిద్రను దూరం చేస్తుంది. నిద్రలేమితోపాటు తలనొప్పి, చికాకు ఇబ్బంది పెడుతాయి. ఎముకలు, నరాలు ఆరోగ్యంగా ఉండాలన్నా, వాటి పనితీరు బాగుండాలన్నా.. కావాల్సినంత మెగ్నీషియం ఉండాల్సిందే! కాల్షియం కూడా చాలా అవసరం. ఈ ఖనిజాలలో అసమతుల్యత కండరాల తిమ్మిరి, కండరాల నొప్పికి కారణమవుతుంది. కాల్షియం, మెగ్నీషియం రెండిటినీ సమతుల్యంగా ఉంచుకోవడం చాలా అవసరం.

### ఆహారంతో అందిద్దాం..

మెగ్నీషియం లోపం ఉన్నవారు రోజువారీ ఆహారంలో కొన్ని మార్పులు చేసుకోవాలి. గుమ్మడి గింజలు, పాలకూర, బచ్చలికూర, అరటిపండ్లు, నల్ల జీలకర్ర, పల్లీలు, బ్రౌన్ రైస్, సాల్మన్ చేపల్లో మెగ్నీషియం ఎక్కువగా దొరుకుతుంది. జీడిపప్పు, బాదంపప్పు, అవకాడో, నట్స్, బ్రౌన్ రైస్, తృణధాన్యాలు, బీన్స్, పప్పు దినుసులు, పచ్చి బఠానీలు, శనగలు, పాలు, పెరుగు, సోయా ఉత్పత్తుల్లోనూ మెగ్నీషియం లభ్యమవుతుంది. బెర్రీలు, అంజీర్, బ్రకోలీ, క్యాబేజీ, మొలకలలోనూ మెగ్నీషియం పుష్కలంగా లభిస్తుంది. ఇక శరీరంలో మెగ్నీషియం తక్షణమే ఉత్పత్తి కావాలంటే.. ఒక కప్పు కాఫీ తాగడమో.. ఒక డార్క్ చాక్లెట్ తినడమో చేయాలి.

# జాయ సేనాపతి చారిత్రక కాల్పనిక నవల




జరిగిన కథ : కృష్ణమ్మ ఉప్పెనలో కొట్టుకొని పోయిన జాయపుడు, ముప్వ.. చచ్చిబతికి, కూసెనపూండి అగ్రహారం మాదిగవాడకు చేరుకున్నారు. మిత్రుడు పరాశరుడితోపాటు తమ్ముని కోసం పృథ్వీశ్వరుడు నియమించిన పల్లికేతు, విక్రమ.. జాయపుణ్ని వెతుక్కుంటూ వచ్చారు. తన యోగక్షేమాలతోపాటు తనను రక్షించినవారిని వదిలివెళ్లడం ఇష్టంగా లేదనీ, ఆరోగ్యం కుదుటపడ్డాక వస్తాననీ పల్లికేతు ద్వారా అన్న పృథ్వీశ్వరుడికి తెలియజేశాడు జాయపుడు. వాడవాసులకు తాను జగన్నాథుడని, అనుమకొండవాసిననీ చెప్పాడు. ఆరోగ్యం కుదుటపడే వరకూ అక్కడే ఉండి ఆ సమయాన్ని యక్షగానాలు, నాట్యరూపకాల రచనకు ఉపయోగించాలని అనుకున్నాడు జాయపుడు. పరాశరునితో తాళపత్రాలు, ఘంటాలు, సిరా పిడతలు తెప్పించుకున్నాడు. ఆ కూసెనపూండి గ్రామంతో తన కళాజీవితం పెనవేసుకుంటున్నదని.. ఇక్కడే తానొక మహాకళాక్షేత్రాన్ని నిర్మించబోతున్నానని జాయపుడు ఊహించలేదప్పుడు. పర్ణశాలకు కాస్త ఆవలగా గజ్జెలసవ్వడి! ఏదో నాట్యాభ్యాసం, నాట్యశిక్షణ లాంటిది జరుగుతున్నట్లు వినిపిస్తున్నది. కాస్త ఓపిక చేసుకుని మెల్లగా పర్ణశాల బయటికి వచ్చి, అటుగా పోతున్న వ్యక్తిని అడిగాడు జాయపుడు.

### "ఆ గజ్జెల శబ్దం ఏమిటి?" అని.

"ఇది బాగోతుల కూసెనపూండి గందా. ఆ బాగోతుల సిద్ధయ నాట్టెం నేర్పుతాడుగా.." చెబుతూ వెళ్లిపోయాడు. జాయపుడు మెల్లగా కుంటుకుంటూ ఆ గజ్జెలసవ్వడి వినవచ్చిన వైపుగా వెళ్లి.. అగ్రహారంలో నాట్యాభ్యాసం జరుగుతున్న గృహాన్ని గుర్తించాడు. గజ్జెలశబ్దం, నట్టువాంగం, ఓ పాట.. గాలితో కలగలిసి వీధులవెంట ప్రవహిస్తూ చిందులు వేస్తున్నది. చక్కగా అలికి ముగ్గులుపెట్టిన మట్టి అరుగుపై కూర్చుని నాట్యానికి కూర్చిన పాటను వింటూ నాట్య భంగిమలు ఊహిస్తున్నాడు. నాట్యగురువు శిష్యులకు కొన్ని కిటుకులు చెప్పడం వినిపిస్తున్నది. అనంతరం పిల్లలు గోలగోలగా అరుచుకుంటూ బయటికి పరుగులు పెట్టారు. తర్వాత బయటికి వచ్చాడు నాట్యగురువు సిద్ధయ. మీగడ వర్ణపు ధోవతిపై వెండివర్ణపు పట్టుకండువా వల్లెవాటుగా ధరించి, విశాలమైన నుదుట తిరునామం, నున్నగా దువ్వికట్టిన శిఖతో నాజూకు శరీరంతో నవనవలాడుతూ ముప్ఫైలలో ఉన్న యువకుడతను. జాయపుణ్ని చూసి. "అరెరే.. బయటే కూర్చున్నారు. తమరెవరో మహాపురుషుల్లాగా ఉన్నారు?" అన్నాడు ప్రశ్నార్థకంగా. జాయపుడు మాత్రం ఎక్కువమంది పిల్లలు బ్రాహ్మణ ఆహార్యంలో ఉండటం చూస్తున్నాడు. "పురుషుణ్నే కానీ మహాపురుషుణ్ని కాను.." అంటూ నవ్వాడు. "నా పేరు జగన్నాథుడు. అనుమకొండ నివాసిని. నంగెగడ్డలో బంధువులు ఉంటే చూసిపోవడానికి వచ్చి ఉప్పెన బారినపడి ఇక్కడ తేలాను!". "ఆ వ్యక్తి తమరేనా!? విన్నాను. అయితే అనుమకొండ వారన్నమాట. ఆగండాగండి ఆసనం తెస్తాను!". "వద్దొద్దు. ఇంతకన్నా ఉన్నతాసనం ఉంటుందా?" అంటూ బాసింపట్టును పద్మాసనంలోకి మార్చాడు జాయపుడు. "నాపేరు సిద్ధయ. ఊరివాళ్లు భాగోతుల సిద్ధయ అంటారు" చెబుతూ జాయపుని ముందు చతికిలబడ్డాడు. 'తిరునామం పెట్టుకున్నవాళ్లను 'భాగవతులు' అంటూండటం ద్వీపరాజ్యంలో మరీ ఎక్కువగా వినిపిస్తున్నదే!' అనుకున్నాడు జాయపుడు. "ఇదేమిటి.. మీ విద్యార్థులంతా బ్రాహ్మణులేనా.. ఇతరులకు నేర్పరా??!". "అందరూ నాపై చేసే విమర్శ అదే. ఇది పూర్తిగా బ్రాహ్మణ అగ్రహారం. ఇది పాతికగృహాల గ్రామంగా ఉన్నప్పుడే అప్పటి పాలకుడు రాజేంద్రచోళుడు 'కూసెనభట్టు' అనే ఉపాధ్యాయునికి దానం చేశారు. ఇక్కడి కులీనరైతులు పంట సాగుచేసి ధాన్యంవాటాను అగ్రహార వారసునికి ఇస్తారు కానీ, పిల్లలను చదువులకే పంపరు. ఇక నాట్యం అంటే మక్కెలు విరగ్గొడతారు. ఆసక్తిగల పిల్లలు కొందరున్నా.. వాళ్లూ నిత్యమూ తరగతులకు రారు. అందువల్ల చదువే ఏకైకవృత్తిగా గల బ్రాహ్మణ పిల్లలే ఎక్కువగా వస్తారు. అందువల్లనేమో కూసెనపూండిని అందరూ భాగోతుల కూసెనపూండి అంటున్నారు". మరో వాస్తవం చెప్పాడు భాగవత సిద్ధయ. "పంచముల పిల్లలకు కళలంటే ఆసక్తి ఉన్నా.. సామాజిక కట్టుబాట్లు ప్రధాన అడ్డంకి. అగ్రహార పెద్దలు కూడా దైవదత్తమైన కళను పంచములకు నేర్పడం అంతగా ఇష్టపడరు. ఎవరికైనా నాట్యం నేర్పడానికి నా గృహం ఎప్పుడూ తెరిచే ఉంటుంది. ఇన్ని సామాజిక కట్టుబాట్ల మధ్య తరగతికే రానివారికి నాట్యం నేర్పలేను కదా!?". అనుభవంతో ఆయన చెప్పినదాంట్లో వాస్తవం ఉంది. "ఓ రహస్యం.. మనసులో పెట్టుకోండి. నాట్యంపట్ల ఆసక్తి ఉన్న పంచముల పిల్లలకు జంధ్యంవేసి నాట్యం నేర్పుతుంటాను. ఇది చాలామంది గురువులు చేసేపనే! ఆసక్తి ఉన్నవాడికి చెప్పాలన్న దురద గురువులకు ఉండటం సహజం. ఇది తాతల కాలంనుంచి ఉన్న అనుభవమే. ఇప్పుడు గొప్ప నాట్యాచార్యులుగా గుర్తింపు పొందుతున్నవారిలో ఈ తరహా పంచములు కూడా ఉన్నారని మీకు తెలిసి ఉండొచ్చు!". ఆశ్చర్యపోయిన జాయపుడు సిద్ధయతో కలిసి భళ్లున నవ్వాడు అంగీకరిస్తున్నట్లు. అతనికి మువ్వ గుర్తొచ్చింది. ఈయన మువ్వను చూస్తే తప్పక నాట్యం నేర్పేవాడేమో.. కానీ ఆమెకు జంధ్యం వెయ్యడం ఎలా!?.. మళ్లీ నవ్వు తన్నుకురాగా లేచి నమస్కరించాడు. "సంతోషం మీ పరిచయం. రేపు మీ నాట్యాభ్యాసం చూడటానికి అనుజ్ఞ ఇవ్వండి". "అయ్యయ్యో.. రేపే మేము దక్షిణాదికి వెళ్లబోతున్నాం. దాదాపు రెండుమాసాల తర్వాత తిరిగి గ్రామం చేరతాం. అప్పుడు తమరు మా ప్రదర్శనను మీకు చూపే అవకాశం మాకు ఇవ్వండి.." అన్నాడు. "అలాగా!? నాకూ మరిన్ని పనులున్నాయి. లేకుంటే మీతోనే వచ్చేవాణ్ని!" అంటూ.. అతణ్ని సంతోషపుచ్చి వెనుతిరిగాడు. తర్వాత తర్వాత రాజబంధువు జగన్నాథునికి, గొప్ప నాట్యకారుడు, నాట్యగురువు సిద్ధయకు మధ్య అపూర్వ స్నేహం, అనుబంధం ఏర్పడ్డాయి. గుంపులుగా వివిధ సామాజికవర్గాలు వేరువేరు రాజ్యాలకు, మండలాలకు, నాడులకు తరలిపోవడం ఇప్పుడు సర్వసాధారణం. ముఖ్యంగా బ్రాహ్మణులు, పండితులు ఎక్కడ పాలకుల అనుగ్రహం ఉందని తెలుస్తుందో.. అక్కడికి వెళ్లిపోతుంటారు. పంచాణంవారిని అనేక రాజ్యాలవారు నెత్తిన పెట్టుకుంటారు. సేవావృత్తులైన చాకలి, మంగలివాళ్ల కోసం చాలాగ్రామాల రట్టలు బాజాభజంత్రీలతో ఆహ్వానాలు పలుకుతుంటారు. కరువు కాలంలో, అంటువ్యాధుల కాలంలో రైతులు, రైతుకూలీలు దూరరాజ్యాలకు వెళ్లడం కద్దు. రాజాశ్రయమే ముఖ్యమైన ప్రదర్శన కళాబృందాలు సంచారజాతుల్లా ఎప్పుడూ తిరుగుతూనే ఉంటారు. వెలనాడు సంపద్వంతమైన రాజ్యం కావడంతో రైతులు, కూలీలు, వృత్తులవారి కంటే కళాకారబృందాలే ఎక్కువగా వస్తూ పోతూ బాగా సంపాదిస్తుంటారని చెప్పుకొంటారు. రాజు తర్వాత సమాజం పూజించేది కవి పండితులను, నాట్యకారులను అని చెప్పుకొన్నా.. అది జనాభాలో పది శాతమే. తొంభైశాతం జనాభా కళలను ఆరాధిస్తారు కానీ, కళాకారులు కావడానికి వారికి సమయం లేదు. ముఖ్యంగా వాణిజ్యంతో, వ్యవసాయంతో సంపద్వంతమైన వెలనాడు లాంటి రాజ్యాలలో.

### "గొడ్లను మేపుకోవాలి. పొలంలో బోలెడు పని ఉంది!"..

"ఉప్పుడు కాదు. నాయన ఊరుకోడు.. తంతాడు!"..

ఈ సమాధానాలే.. ఎవ్వర్ని అడిగి చూసినా!

తెలతెలవారుతున్నది. వెచ్చని ఉషోదయ పవనాలు గోరింటాకు వర్ణపు భానుకిరణాలను తెచ్చి నిద్రిస్తున్న జాయపుని బుగ్గలకు గోరింటాకు పెడుతున్నాయి. దగ్గరగా ఓ గాత్రం.. తంబుర నాదంతో మేళవించి.. వీధివీధంతా ప్రతిధ్వనిస్తున్నది.

### శివా.. శివోహం! కేశవా.. నమోహం!!

శివ కేశవులకు భేదమా.. సుజ్ఞానవంతులకు వాదమా..
శివా.. శివోహం! కేశవా.. నమోహం!!
పులిచర్మము కట్టే లింగడు.. పట్టు వస్త్రాలు కట్టే రంగడు..
ప్రేమ బూడిద రాసే లింగడు..
పట్టె నామాలెట్టే రంగడు.. ? శివ ?
ఎద్దు నెక్కినవాడు లింగడు.. గ్రద్ద నెక్కినవాడు రంగడు..
పాము పాగా చుట్టే లింగడు.. పాముపైనే పవ్వళించె రంగడు..
? శివ ?
కైలాసగిరి పైన లింగడు.. వైకుంఠపురమందు రంగడు..
శివ కేశవులకు భేదమా.. సుజ్ఞానవంతులకు వాదమా..
శివా.. శివోహం!.. కేశవా.. నమోహం!!

చెళ్లున చరచినట్లయ్యింది. లేచి వేగంగా బయటికి వచ్చాడు. ఓ భిక్షుక గాయకుడు.. తలకు తలపాగా, చిరుగుల కంచుకం, భుజాన జోలె, ముఖాన నిలువు అడ్డబొట్లు, వెలుగుతున్న గరుడ కమ్ము (ఎత్తుదీపం) ఓ చేతిలో, మెడలో పెరికెతాడు కట్టిన ఇత్తడి పళ్లెరంపై కర్రతో శబ్దం చేస్తూ ఇల్లిల్లూ తిరుగుతూ.. భిక్షాటనతో దీవెనలు ఇస్తూ పాడుకుంటూ పోతున్నాడు. హరిహర తత్వగీతం!.. తెలుగు ప్రాంతాలలో వేగంగా విస్తరిస్తున్న మరో మతకోణం! తిక్కనామాత్యులు తదితరులు తీవ్రంగా ప్రచారం చేస్తున్నారని విన్నాడు. అరె.. ఈ అంశం తెలిసినా ఎలా తన మనసు నుంచి తప్పుకొన్నది!? అతని వెనకే వెళ్లి ఆ తత్వగీతం పూర్తిగా విన్నాడు. "ఆయన మాల దాసరిగాడు. భలే భలే పాటలు కడతాడు!".. జాయపుని ఆశ్చర్యం చూసి పొదుంపుల్ల నోట్లో పెట్టుకున్న పౌరుడొకడు వివరణ ఇచ్చాడు. కాస్త ఆవలగా ఇలాగే ఏదో పాడుకుంటూ మరొక దాసరి.. దూరంగా మరొకడు. అక్కడెక్కడో మరో దాసరి గీతం! కాస్త పులకింత కలిగింది జాయపునికి. "అతడు.. ఆ దాసరి ఎక్కడుంటాడు?" అడిగాడా పొదుంపుల్లను. "అటు పో.. గడ్డిపాడు దాటిపో! ఆడ పెద్ద రాయిసెట్టు ఉంటది. ఆడ గుడిసెలుంటయ్. అందరూ దాసరిగాళ్లే! ఇప్పుడంతా అడుక్కోడానికి పోతారు. పొద్దుగుంకే యాలకు వత్తారు!". రోజంతా అస్థిమితంగా గడిపి పొద్దుగుంకే వేళకు గడ్డిపాడు అవతలనున్న ఆ రావిచెట్టు వద్దకు వెళ్లాడు. ఉప్పెన సమయంలో నిలిచిన నీటిచలమ ఎండిపోగా.. తిరిగి తేలిన మెరక నేల అది. సంచారజాతుల చిన్నచిన్న తాత్కాలిక గుడిసెలు. ఆడవాళ్లూ, పిల్లలూ ఉన్నారు. మగవాళ్లు ఎవ్వరూ లేరు. గ్రామ భిక్షాటన నుంచి రాలేదనుకుంటా. రావిచెట్టు మొదట్లోనున్న దిమ్మెపై కూర్చున్నాడు. జాయపునిలాంటి ఆకర్షణీయ విగ్రహం అక్కడ కనిపించడం ఆ మహిళలకు అబ్బురంగా ఉంది. గుడిసెల్లోంచి తొంగి చూస్తున్నారు. అది అలవాటైన జాయపుడు తలవొంచుకుని కూనిరాగం తీస్తూ కూర్చున్నాడు. కాస్త అవతలగా మరో రావిచెట్టు. దాని మొదట్లో చిన్నగూడులా ఓ గుడి. అందులోంచి ఎవరో గ్రామదేవత అనుకుంటా.. దూరానికి కూడా పెద్దపెద్ద కళ్లు.. జాయపుణ్నే చూస్తున్నట్లు. రానురానూ చీకటి ముసురుకుంటున్నది. ఎవరో మహిళ దైవప్రార్థన చేయడం వినిపించింది. ఆశ్చర్యంగా అటు చూశాడు. ఆ గ్రామదేవత ముందు ఓ వృద్ధ మహిళ పాడుతున్నది.

### శివశక్తే నమస్తుభ్యం!!

కళాభ్యాం చూడాలంకృత శశికళాభ్యాం నిజతపః
ఫలాభ్యాం భక్తేషు ప్రకటిత ఫలాభ్యాం భవతుమే
శివాభ్యాం అస్తోక త్రిభువన శివాభ్యాం హృదిపున
ర్భవాభ్యాం ఆనంద స్ఫురదనుభవాభ్యాం నతిరియమ్ ?

చటుక్కున లేచి చూశాడు. ఆమె ఆ చిన్నగుడి ముందు చీపురుతో ఊడుస్తూ పాడుతున్నది. పూచికపుల్ల లాంటి వడలిన శరీరం. కానీ కంఠం మాత్రం ఖంగున మోగుతున్నది. ఉద్వేగంతో కూడిన శ్రావ్యత.. ఆ గొంతులో చిప్పిల్లుతున్నది. గుడిసెల్లోని స్త్రీలు బయటికి వచ్చి నిలబడ్డారు.. భక్తిగా చేతులు జోడించి. ఆమె సాయంకాలపు రంగపూజనం నిర్వహిస్తున్నది. చేతులు వెనక్కి కట్టుకుని వింటూ.. అటుగా నడవసాగాడు. ఊడ్చాక వెంట తెచ్చుకున్న కడవలోని నీళ్లతో కడిగింది. ముగ్గులేసింది. అన్ని సంస్కృత భక్తిగీతాలు. ప్రతిపదానికీ అర్థం తెలిసినట్లు.. మనోధర్మంతో తాదాత్మ్యతతో తడుముకోకుండా పాడుతున్నది. స నుంచి ని వరకు.. అంటే సంగీతం పూర్తిగా తెలిసినవారే.. సాని. ఆమె గుడిసాని కావచ్చు. పాడుతూనే చీర కొంగు నడుంవద్ద దోపి నాట్యానికి సిద్ధమై భంగిమ తీసుకుంది. అప్పుడెప్పుడో కాకతి ఉదయ భోగాలు నిర్వహిస్తుండగా చూశాడు. ఇప్పుడు.. ఇన్నేళ్ల తర్వాత మళ్లీ సంధ్యా భోగం సమర్పిస్తుండగా చూస్తున్నాడు. చూపు ఆ చిన్నగుడిలోని దేవుడిపైకి పోయింది. చిత్రంగా ఆ దైవరూపం చుట్టూ ఏదో వెలుగు.. చిరుకంపన. పిచ్చెక్కిపోయింది జాయపునికి. నిస్సందేహంగా ఆ దేవుడు ఆమె సమర్పణకు స్పందిస్తున్నాడు. పులకిస్తున్నాడు.

# యుద్ధం ఎఫెక్ట్- 10శాతం పెరిగిన ముడి చమురు ధర

**బ్యారెల్ ధర రూ.13వేలకు చేరుతుందనే హెచ్చరికలు**

**హోర్ముజ్ మూసివేతతో స్తంభించిన చమురు రవాణా**

**పెరిగిన ముడి చమురు ధరలు- ఇరాన్ జం అమెరికా**

**ఇజ్రాయెల్ యుద్ధం కొనసాగితే రేట్లు మరింత పైకి**



ఇరాన్, ఇజ్రాయెల్ - అమెరికా యుద్ధం ప్రభావంతో ముడి చమురు ధరలు దాదాపు 10 శాతం పెరిగాయి. ఒక బ్యారెల్ ముడి చమురు ధర రూ.7,169 (78.52 డాలర్ల)కి చేరింది. ఈ సైనిక ఘర్షణ పరిమిత స్థాయిలోనే కొనసాగినా, త్వరలోనే బ్యారెల్ ముడి చమురు ధర రూ.9,100 - రూ.10,500 రేంజుకు పెరగొచ్చని మార్కెట్ పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఒకవేళ సముద్ర మార్గంలో ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలకు అవాంతరం వాటిల్లే స్థాయికి సైనిక ఘర్షణ తీవ్రతరమైతే, బ్యారెల్ ముడి చమురు ధర రూ.11,000 - రూ.13,000 రేంజుకు పెరుగుతుందని అంటున్నారు. ఈ యుద్ధంలోకి మరిన్ని దేశాలు దిగి, దీర్ఘకాలం పాటు సైనిక ఘర్షణ కొనసాగే పరిస్థితులు ఏర్పడితే బ్యారెల్ ముడి చమురు రేటు రూ.14వేలు దాటే ముప్పు ఉంటుందని విశ్లేషిస్తున్నారు.

**హోర్ముజ్ జలసంధి మూసివేత ఎఫెక్ట్**

ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ దాడులు, ప్రతిఘటిస్తూ ఇరాన్ చేస్తున్న ఎటాక్స్‌తో మిడిల్ ఈస్ట్ ప్రాంతం అట్టుడుకుతోంది. చాలా అరబ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలపైనా ఇరాన్ మిస్సైళ్లు, డ్రోన్లతో విరుచుకుపడుతోంది. ఈనేపథ్యంలో ఆయా అరబ్ దేశాల నుంచి సముద్ర మార్గంలో ముడి చమురు సప్లైలకు విఘాతం కలుగుతోంది. కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేసింది. ఈ జలసంధి మీదుగా వెళ్లేందుకు యత్నించిన రెండు ముడి చమురు ట్యాంకర్లపై ఇరాన్ సైన్యం దాడి కూడా చేసింది. ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజు సప్లై అయ్యే ముడి చమురులో 20 శాతం హోర్ముజ్ జలసంధి మీదుగానే వెళ్తుంది. ఈ ఇరుకైన జలసంధి ఇరాన్ పరిధిలో ఉంది. సౌదీ అరేబియా, కువైట్, ఇరాక్, ఖతర్, బహ్రెయిన్, యూఏఈ దేశాల నుంచి ముడి చమురు సప్లై కోసం ఈ జలసంధి కీలకమైంది. ప్రస్తుతం హోర్ముజ్ మీదుగా ఆసియా దేశాలకు ముడి చమురును అరబ్ దేశాలు రవాణా చేయలేని పరిస్థితి ఏర్పడింది. అందుకే ఇప్పుడు ముడి చమురు ధరలు పెరిగాయి. ఇరాన్‌తో అమెరికా-ఇజ్రాయెల్ సైనిక ఘర్షణ కొనసాగినన్ని నాళ్లు క్రూడ్ ఆయిల్ రేట్లు పైపైకే వెళ్తాయని మార్కెట్ వర్గాలు అంటున్నాయి.

**ప్రజలపై పెరగనున్న భారం**

గత శుక్రవారం (ఫిబ్రవరి 27) నాటికి ఒక బ్యారెల్ ముడి చమురు ధర రూ.6,121 (67 డాలర్లు) మాత్రమే ఉంది. రెండు రోజుల్లోనే అది 7.3 శాతం పెరిగి రూ.7,169కి చేరింది. ఈ పెరిగిన ధరల ప్రభావం వాహనదారులపై పడనుంది. ప్రత్యేకించి సరుకు రవాణా రంగంపై ఎక్కువ ఎఫెక్ట్ ఉంటుంది. సరుకు రవాణా ఛార్జీలు పెరిగితే, నిత్యావసరాల రేట్లు కూడా పెరిగిపోతాయి. చివరకు ఈ ధరాభారాన్ని సామాన్య ప్రజలే భరించాల్సి వస్తుంది. వెరసి, దేశంలో మళ్లీ ద్రవ్యోల్బణం పెరిగిపోతుంది.

**రంగంలోకి ఒపెక్ కీలక ప్రకటన**

ఇరాన్ సైతం ప్రతిరోజూ 1.6 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును ఎగుమతి చేస్తుంటుంది. ఇందులో సింహభాగం చైనాకే చేరుతుంటుంది. ప్రస్తుతం యుద్ధంలో ఉన్నందున ఇరాన్ నుంచి చైనాకు చమురు సప్లై స్తంభించింది. ఈ పరిస్థితుల్లో చమురు అవసరాల కోసం అరబ్ దేశాల వైపు చైనా చూస్తోంది. తమకు చమురు కావాలంటూ భారీ ఆర్డర్లు ఇస్తోంది. ఈనేపథ్యంలో ముడి చమురును సప్లై చేసే ఒపెక్ కూటమిలోని 8 దేశాలు ఆదివారం రోజు (మార్చి 1న) కీలకమైన ప్రకటన చేశాయి. ప్రపంచ మార్కెట్ చమురు అవసరాలను తీర్చేందుకు తాము ఏప్రిల్ నెలలో ప్రతిరోజు 2.06 లక్షల బ్యారెళ్ల ముడి చమురును ఉత్పత్తి చేస్తామని వెల్లడించాయి. ఒపెక్ కూటమిలో సౌదీ అరేబియా, రష్యా, ఇరాక్, యూఏఈ, కువైట్, కజకిస్తాన్, అల్జీరియా, ఒమన్ ఉన్నాయి.

**ఒపెక్ ఉత్పత్తిని పెంచనుండటం సానుకూల అంశం**

“ఒపెక్ దేశాలు ముడి చమురు ఉత్పత్తిని పెంచనుండటం సానుకూల అంశం. అవి ఉత్పత్తిని పెంచాక, ప్రత్యామ్నాయ మార్గాల్లో అన్ని దేశాలకు ఆయిల్‌ను సప్లై చేస్తాయి. దీనివల్ల మళ్లీ చమురు రేట్లు తగ్గిపోతాయి. ఇది ప్రజలకు ఉపశమనం కలిగించే అంశం” అని నార్వేకు చెందిన ఇంధన రంగ విశ్లేషకులు జార్జ్ లియోన్ పేర్కొన్నారు.

**ఏ రంగాలకు లాభం ? ఏ రంగాలకు నష్టం ?**

“ఇరాన్ - అమెరికా సైనిక ఘర్షణ మొదలయ్యాక ముడి చమురును సప్లై చేసే ఆయిల్ ట్యాంకర్ల బీమా ప్రీమియంలను భారీగా పెంచారు. దీంతో చమురు రవాణా ఛార్జీలు చుక్కలను అంటాయి. ఇక హోర్ముజ్ మీదుగా ముడి చమురు ట్యాంకర్లు రాకపోకలు సాగించే పరిస్థితి ప్రస్తుతం లేదు. దీంతో సైనిక ఘర్షణ ముగిసే వరకు ప్రత్యామ్నాయ మార్గాల్లో చమురును రవాణా చేయడంపై అరబ్ దేశాలు ఫోకస్ పెట్టాల్సి ఉంటుంది. దీనివల్ల దూరం పెరిగిపోయి, రవాణా ఛార్జీలు పెరుగుతాయి. ఎలాగైనా సరే ఈ సైనిక ఘర్షణ ముగిసేదాకా రేట్లు తప్పక పెరుగుతాయి. ఒపెక్ కూటమిలోని సౌదీ అరేబియా, యూఏఈలకు ప్రతిరోజు 5 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును సప్లై చేసే కెపాసిటీ ఉంది. ఈ దేశాలు చమురు ఉత్పత్తిని పెంచినా, సప్లై చేసే రూట్లు సురక్షితంగా ఉండటం అత్యవసరం. మొత్తం మీద ఈ ప్రభావం ముడి చమురును సప్లై చేసుకునే భారత్ లాంటి దేశాలపై ఎక్కువగా పడుతుంది. దీనివల్ల భారత్‌లోని విమానయాన రంగం, రసాయనాలు, వాహన రంగం, పెయింట్స్, ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు ప్రతికూలంగా ప్రభావితం అవుతాయి. చాలా వస్తు ఉత్పత్తులు, నిత్యావసరాల ధరలు పెరుగుతాయి. చమురు ఉత్పత్తి కంపెనీలు, రక్షణ రంగ సంస్థలు, ఐటీ కంపెనీలు ఈ పరిణామాలతో ప్రయోజనాన్ని పొందుతాయి” అని బ్యాంకింగ్, మార్కెట్ నిపుణుడు అజయ్ బగ్గా విశ్లేషించారు.

# ధమాల్ స్ట్రీట్ ధమాల్- సెనెక్స్ 2743 పాయింట్స్ డౌన్

**ఇరాన్, ఇజ్రాయెల్ వార్ ఎఫెక్ట్**

**దేశీయ స్టాక్ మార్కెట్లపై ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధ ప్రభావం**

**ఆందోళనలో మదుపర్లు!**



అంతర్జాతీయ ఉద్రిక్తతల ప్రభావంతో దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం తీవ్ర ఒత్తిడికి లోనయ్యాయి. ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త దాడులు జరిపిన నేపథ్యంలో మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. అదే సమయంలో ముడి చమురు ధరలు ఎగసిపడటంతో భారతీయ ఈక్విటీ మార్కెట్లలో అమ్మకాల వాతావరణం నెలకొంది. ఫలితంగా ప్రారంభం నుంచే సూచీలు కుప్పకూలాయి. ఉదయం ట్రేడింగ్ ఆరంభంలోనే సెన్సెక్స్ దాదాపు వెయ్యి పాయింట్లు నష్టపోగా, నిఫ్టీ 300 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఉదయం 9.25 గంటల సమయానికి సెన్సెక్స్ 1,048 పాయింట్లు క్షీణించి 80,238 వద్ద ట్రేడ్ అవుతుండగా, నిఫ్టీ 24,871 స్థాయికి పడిపోయింది. ప్రీ ట్రేడింగ్‌లో సెన్సెక్స్ దాదాపు 2,700 పాయింట్లు, నిఫ్టీ 530 పాయింట్లు కుంగడంతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందారు. ప్రారంభంలో తీవ్ర నష్టాలు కనిపించినప్పటికీ, తర్వాత కొంత కోలుకున్నా మార్కెట్ మొత్తంగా రెడ్ మోడ్‌లోనే కొనసాగింది. రూపాయి కూడా ఒత్తిడికి లోనైంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 24 పైసలు పడిపోయి 91.32 వద్ద ట్రేడవుతోంది. విదేశీ పెట్టుబడిదారుల విక్రయాలు పరిస్థితిని మరింత మార్చేశాయి. గత సెషన్‌లో విదేశీ సంస్థాగత మదుపర్లు రూ.7,500 కోట్లకు పైగా ఈక్విటీలు విక్రయించడం మార్కెట్ సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపింది. ఇరాన్-అమెరికా ఘర్షణ ప్రభావం ప్రధానంగా చమురు ధరలపై పడింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధర బ్యారెల్‌కు 80 డాలర్లకు పైగా ఎగబాకింది. భారత్ వంటి దిగుమతులపై ఆధారపడే దేశానికి ఇది పెద్ద భారంగా మారనుంది. ఇంధన ఖర్చులు పెరగడం వల్ల ఎయిర్‌లైన్స్, ఆటోమొబైల్, పెయింట్స్, ఎఫ్ఎంసీజీ రంగాలపై ఒత్తిడి పెరిగింది. ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, మారుతి సుజుకీ, ఏషియన్ పెయింట్స్ వంటి షేర్లు గణనీయంగా క్షీణించాయి. విస్తృత మార్కెట్లలో కూడా అమ్మకాల జోరు కనిపించింది. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియాలో నిఫ్టీ 100 రెండు శాతం క్షీణించగా, మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు మూడు శాతానికి పైగా పడిపోయాయి. అన్ని రంగాల్లోనూ నష్టాలే కనిపించాయి. ఆటో, ఎఫ్ఎంసీజీ, ఐటీ రంగాల్లో భారీ ఒత్తిడి నెలకొంది. మార్కెట్ నిపుణుల అభిప్రాయం ప్రకారం, ప్రస్తుత పరిస్థితి పూర్తిగా అంతర్జాతీయ పరిణామాలపై ఆధారపడి ఉంది. ఇరాన్ విదేశాంగ మంత్రి హోర్ముజ్ జలసంధిని మూసివేయబోమని, అమెరికాతో చర్చలకు సిద్ధమని చెప్పడంతో కొంత ఉపశమనం కనిపించినా, పెట్టుబడిదారుల్లో అనిశ్చితి ఇంకా కొనసాగుతోంది. హోర్ముజ్ జలసంధి ద్వారా ప్రపంచ చమురు సరఫరాలో పెద్ద భాగం రవాణా అవుతుంది. అది నిలిచిపోతే చమురు ధరలు మరింత ఎగిసిపడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇక గల్ఫ్ దేశాలతో భారత వాణిజ్యంపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది. షిప్పింగ్ మార్గాలు దెబ్బతింటే ఎగుమతులు మందగించే ప్రమాదం ఉంది. మధ్యప్రాచ్యంలో పని చేస్తున్న లక్షలాది భారతీయుల భద్రత కూడా ఆందోళన కలిగిస్తోంది. ఈ మూడు అంశాలే భారత మార్కెట్‌కు ప్రధాన ప్రమాదాలుగా విశ్లేషకులు పేర్కొంటున్నారు. టెక్నికల్ పరంగా కూడా సూచీలు బలహీనంగా ఉన్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. దీర్ఘకాల మద్దతుగా భావించే 200-డే ఈఎంఏ కంటే సూచీలు దిగువకు రావడం మార్కెట్ నిర్మాణంలో బలహీనతకు సంకేతమని పేర్కొన్నారు. ఇదే స్థాయికి కింద క్లోజింగ్‌లు కొనసాగితే మరింత పతనం సంభవించే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. అయితే ఇదే స్థాయి నుంచి బలమైన రికవరీ వస్తే మళ్లీ బుల్ ట్రెండ్ తిరిగి రావచ్చని అంటున్నారు. ఇక కమోడిటీ మార్కెట్లలో మాత్రం బంగారం, వెండి ధరలు ఎగిశాయి. అనిశ్చితి సమయంలో సేఫ్ హేవెన్‌గా భావించే బంగారం మూడు శాతం పెరిగి కొత్త గరిష్ఠాలను తాకింది. వెండి కూడా దాదాపు నాలుగు శాతం పెరిగింది. పెట్టుబడిదారులు ఈక్విటీల నుంచి డబ్బును సురక్షిత ఆస్తుల వైపు మళ్లిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ఏదేమైనా అంతర్జాతీయ యుద్ధ భయాలు, చమురు ధరల పెరుగుదల, విదేశీ పెట్టుబడుల ఉపసంహరణ, ఆ మూడు కారణాలు కలిసి దేశీయ మార్కెట్లను కుదిపేశాయి. రాబోయే రోజుల్లో ఇరాన్- అమెరికా పరిస్థితులు ఎలా మారతాయన్నదే మార్కెట్ దిశను నిర్ణయించనుంది. అప్పటివరకు మార్కెట్లలో అస్థిరత కొనసాగే అవకాశముందని విశ్లేషకులు సూచిస్తున్నారు.


# బ్యారెల్‌కు ఒక డాలర్ పెరిగినా భారత్ పై ఏటా రూ.13 వేల కోట్ల భారం

**హోర్ముజ్ జలసంధి మూసివేతతో మండుతున్న చమురు ధరలు**

**చమురు వినియోగంలో ప్రపంచంలోనే మూడో దేశంగా భారత్**

**దేశంలో రోజుకు 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురు వినియోగం**

**అందులో దాదాపు 2 మిలియన్ బ్యారెళ్లు హోర్ముజ్ జలసంధి గుండానే దిగుమతి**




పశ్చిమాసియాలో ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు తీవ్రరూపం దాల్చడంతో అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు భగ్గుమన్నాయి. ప్రపంచ చమురు రవాణాకు కీలకమైన హోర్ముజ్ జలసంధిని ఇరాన్ అడ్డుకుంది. దీంతో సోమవారం మార్కెట్లు ప్రారంభమైన సమయంలో ఇంటర్‌కాంటినెంటల్ ఎక్స్ఛేంజీలో బ్రెంట్ క్రూడ్ ఏప్రిల్ కాంట్రాక్ట్ ఒక బ్యారెల్‌కు 10 శాతం పెరిగి 81.87 డాలర్ల గరిష్ఠానికి చేరింది. ఫ్యూచర్స్‌లో బ్రెంట్ క్రూడ్ 13 శాతం పెరిగి 82.37 డాలర్లకు పెరిగింది. 2025 జనవరి తర్వాత ముడిచమురు ధరలు ఈ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. గల్ఫ్ తీరంలో మూడు చమురు ట్యాంకర్లను దెబ్బతీశామని ఇరాన్ ప్రకటించడంతో సరఫరా నిలిచిపోతుందనే భయంతో మార్కెట్లు ఒక్కసారిగా కుప్పకూలాయి.

**భారత్‌పై పడే భారం..**

ప్రపంచంలోనే మూడో అతిపెద్ద చమురు వినియోగదారుగా ఉన్న భారత్‌కు ఈ ధరల పెరుగుదల గొడ్డలిపెట్టులా మారింది. గతేడాది 160 బిలియన్ డాలర్ల మేర చమురును భారత్ దిగుమతి చేసుకుంది. గణాంకాల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్‌లో క్రూడ్ ఆయిల్ ధర కేవలం ఒక్క డాలర్ పెరిగినా, భారత్ ఏడాదికి అదనంగా రూ.13,000 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. భారత్ రోజుకు 5.5 మిలియన్ బ్యారెళ్ల చమురును వినియోగిస్తుండగా, అందులో 1.5 నుంచి 2 మిలియన్ బ్యారెళ్లు వివాదాస్పద హోర్ముజ్ జలసంధి గుండానే దిగుమతి అవుతోంది. ఇప్పటికే రష్యా నుంచి సరఫరా తగ్గడంతో పశ్చిమాసియాపై ఆధారపడిన భారత్‌కు ఇప్పుడు ఈ యుద్ధం భారీ ఆర్థిక సంక్షోభాన్ని తెచ్చేలా కనిపిస్తోంది.

**మరో 74 రోజుల వరకు బేఫికర్..**

చమురు సరఫరాకు ఆటంకం కలిగినా తట్టుకునేందుకు భారత్ వద్ద వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు ఉన్నాయి. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పురి గతంలో వెల్లడించిన సమాచారం ప్రకారం.. అత్యవసర పరిస్థితుల్లో దేశ అవసరాలకు 74 రోజుల పాటు ఈ నిల్వలు సరిపోతాయి. అయితే, యుద్ధం దీర్ఘకాలం కొనసాగి ధరలు ఇలాగే పెరిగితే మాత్రం దేశీయంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగి సామాన్యుడిపై ధరల భారం పడే ప్రమాదం ఉంది.


# ఎస్ బీఐ యోనో యాప్ పై పీఐబీ ఫ్యాక్ట్ చెక్!

**ఎస్బీఐ యోనో యాప్ బ్లాక్ అవుతుందంటూ నకిలీ ప్రచారం**

**ఆధార్ అప్‌డేట్ కోసం ఏపీకే ఫైల్ డౌన్‌లోడ్ చేయాలంటూ మెసేజ్‌లు**

**ఇది పూర్తిగా మోసమని తేల్చిన పీఐబీ ఫ్యాక్ట్ చెక్**

**వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు పంచుకోవద్దని సూచన**




స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) యోనో యాప్ వినియోగదారులను లక్ష్యంగా చేసుకుని ఓ నకిలీ సందేశం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆధార్ వివరాలు అప్‌డేట్ చేయకపోతే మీ యోనో యాప్ బ్లాక్ అవుతుందని ఈ మెసేజ్‌లో హెచ్చరిస్తున్నారు. అయితే, ఈ ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదొక మోసపూరిత సందేశమని ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది. ఆధార్‌ను అప్‌డేట్ చేసుకోవడానికి ఓ ఏపీకే (ఏపీకే) ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి, ఇన్‌స్టాల్ చేసుకోవాలని సైబర్ నేరగాళ్లు ఈ సందేశంలో కోరుతున్నారు. దీని ద్వారా వినియోగదారుల వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, పాస్‌వర్డ్‌లు, ఓటీపీలు తస్కరించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇది ఒక రకమైన ఫిషింగ్ స్కామ్ అని అధికారులు హెచ్చరిస్తున్నారు. వినియోగదారులను భయపెట్టి, వారి నుంచి సున్నితమైన సమాచారాన్ని దొంగిలించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. తాము ఎప్పుడూ కూడా ఈ-మెయిల్స్ లేదా ఎస్ఎంఎస్‌ల ద్వారా వ్యక్తిగత వివరాలు, పాస్‌వర్డ్‌లు అడగమని, అలాగే ఏపీకే ఫైల్స్ డౌన్‌లోడ్ చేసుకోమని కోరమని ఎస్బీఐ పలుమార్లు స్పష్టం చేసింది. వినియోగదారులు ఇలాంటి మోసపూరిత సందేశాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించింది. యోనో యాప్‌ను కేవలం గూగుల్ ప్లే స్టోర్ లేదా యాపిల్ యాప్ స్టోర్ వంటి అధికారిక మాధ్యమాల నుంచే డౌన్‌లోడ్ లేదా అప్‌డేట్ చేసుకోవాలని తెలిపింది. ఇలాంటి అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దని, ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేయవద్దని అధికారులు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు అలాంటి మెసేజ్ వస్తే, దాన్ని report.phishing@sbi.co.in అనే ఈ-మెయిల్ ఐడీకి పంపి ఫిర్యాదు చేయవచ్చునని పేర్కొంది.

# అమెరికా-ఇరాన్ ఉద్రిక్తతలు.. పరుగులు పెట్టిన బంగారం

**మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు.. భగ్గుమన్న బంగారం**

**ఇవాళ ఒక్కరోజే 3 శాతానికి పైగా పెరిగిన పసిడి, వెండి ధరలు**

**10 గ్రాముల బంగారం రూ.1,67,155.. కేజీ వెండి రూ.2,91,249కి చేరిక**

**ఇరాన్ సుప్రీం లీడర్ మృతితో తీవ్రమైన ఉద్రిక్తతలు**

**7 శాతానికి పైగా ఎగబాకిన ముడి చమురు ధరలు**



మధ్యప్రాచ్యంలో అమెరికా-ఇరాన్ మధ్య యుద్ధ ఉద్రిక్తతలు తీవ్రరూపం దాల్చడంతో ఇవాళ బంగారం, వెండి ధరలు ఒక్కసారిగా భగ్గుమన్నాయి. సురక్షిత పెట్టుబడిగా భావించే పసిడికి డిమాండ్ భారీగా పెరగడంతో ధరలు 3 శాతానికి పైగా ఎగబాకాయి. వివరాల్లోకి వెళితే... ఎంసీఎక్స్ గోల్డ్ ఏప్రిల్ ఫ్యూచర్స్ 3.12 శాతం పెరిగి 10 గ్రాముల ధర రూ.1,67,155కు చేరింది. అలాగే, ఎంసీఎక్స్ సిల్వర్ మార్చి ఫ్యూచర్స్ 3.04 శాతం లాభపడి కిలో ధర రూ.2,91,249కి ఎగబాకింది. అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖొమేనీ మరణించడంతో పరిస్థితి మరింత తీవ్రంగా మారింది. దీనికి ముందు ఇరాన్‌లోని కమాండ్ సెంటర్లపై ఇజ్రాయెల్ దాడులు చేయడం, ప్రతిగా గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపై ఇరాన్ క్షిపణి దాడులకు దిగడంతో యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ పరిణామాలతో పెట్టుబడిదారులు రిస్క్ తీసుకోవడానికి వెనుకాడటంతో సురక్షిత పెట్టుబడిగా పసిడి వైపు మొగ్గు చూపారు. ఈ పరిణామాలపై మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అనలిస్ట్ మానవ్ మోదీ స్పందిస్తూ.. అమెరికా-ఇరాన్ యుద్ధ భయాలు, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లపై కొనసాగుతున్న అనిశ్చితి వంటివి బంగారం ధరల పెరుగుదలకు కారణమయ్యాయని తెలిపారు. మరోవైపు డాలర్ ఇండెక్స్ బలపడటం బంగారం ధరల పెరుగుదలకు కొంత కళ్లెం వేసింది. యుద్ధ భయాలతో ముడి చమురు ధరలు కూడా 7 శాతానికి పైగా పెరిగాయి. ప్రస్తుతం మదుపరులు కీలక దేశాల మాన్యుఫ్యాక్చరింగ్ పీఎంఐ, అమెరికా లేబర్ మార్కెట్ గణాంకాల కోసం ఎదురుచూస్తున్నారు.

# ఇరాన్ యుద్ధంతో ఇండియాకు కష్టాలు

**ఇరాన్ కు వెళ్తున్న భారీ షిప్‌మెంట్లపై అనిశ్చితి**

**నిలిచిన బాస్మతి రైస్ ఎగుమతులు**

ముడి చమురు దిగుమతులకు ‘హోర్ముజ్ జలసంధి’ గండం..50% సరఫరా నిలిచిపోయే ప్రమాదం పశ్చిమ ఆసియాలో రాజుకున్న యుద్ధ జ్వాలలు ఇప్పుడు భారత ఆర్థిక ప్రయోజనాలను దెబ్బతీస్తున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత నెలకొన్న ఉద్రిక్తతలు ప్రధానంగా రెండు రంగాలపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి: ఒకటి పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగేలా చేస్తున్న ముడి చమురు, రెండోది భారత రైతుల ఆదాయానికి మూలమైన బాస్మతి బియ్యం ఎగుమతులు.

**బాస్మతి బియ్యం ఎగుమతులు..**

భారతదేశం నుంచి ఎగుమతయ్యే బాస్మతి బియ్యానికి ఇరాన్ అతిపెద్ద కొనుగోలుదారు. యుద్ధం ప్రారంభం కావడానికి రెండు నెలల ముందే ఇరాన్ వ్యాపారులు భారీగా ఆర్డర్లు ఇచ్చారు. దీంతో భారత మార్కెట్లో బాస్మతి బియ్యం ధర కిలోకు రూ.10 పెరిగింది. అయితే, ఇప్పుడు యుద్ధం కారణంగా ఈ ఎగుమతులు పూర్తిగా నిలిచిపోయాయి. భారత్ ఎగుమతి చేసే మొత్తం బాస్మతి రైస్ లో 25% ఇరాన్‌కు, 20% ఇరాక్‌కు వెళ్తాయి. సుమారు $2 బిలియన్ల (రూ. 16,000 కోట్లకు పైగా) విలువైన 20 లక్షల టన్నుల బియ్యం వ్యాపారం ఇప్పుడు ప్రమాదంలో పడింది. ప్రస్తుతం సముద్ర మార్గంలో ఉన్న షిప్‌మెంట్ల డెలివరీ తీసుకోవడానికి ఇరాన్ వ్యాపారులు వస్తారా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

**తేయాకు ఎగుమతులపై ప్రభావం..**

బియ్యంతో పాటు టీ (తేయాకు) ఎగుమతులపై కూడా ప్రభావం పడనుంది. 2024-25 ఏడాదిలో భారత్ దాదాపు రూ. 700 కోట్ల విలువైన తేయాకును ఇరాన్‌కు ఎగుమతి చేసింది. ప్రస్తుత అనిశ్చితి వల్ల ఈ చెల్లింపులు ఆగిపోయే ప్రమాదం ఉందని ఎగుమతిదారులు ఆందోళన చెందుతున్నారు. మొత్తానికి పశ్చిమ ఆసియాలో యుద్ధం ఎంత త్వరగా ముగిస్తే భారత ఆర్థిక వ్యవస్థకు అంత మేలు జరుగుతుంది.



## బుచ్చిబాబుని రామ్ చరణ్ అస్సలు వదలట్లేదు

మెగాహీరో రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది'. బుచ్చిబాబు దర్శకుడు. లెక్క ప్రకారం మార్చి 27న పాన్ ఇండియా వైడ్ రిలీజ్ అని ప్రకటించారు. కానీ షూటింగ్ ఇంకా పెండింగ్ ఉండేసరికి వాయిదా వేశారు. ఏప్రిల్ 30న థియేటర్లలో తమ మూవీ విడుదల కానుందని కొన్నిరోజుల క్రితం పోస్టర్ వదిలారు. తాజాగా ఓ వైపు చివరి దశ చిత్రీకరణ జరుగుతోంది. మరోవైపు డబ్బింగ్ కూడా మొదలుపెట్టేశారు. తాజాగా ఆ వీడియోని చరణ్.. తన సోషల్ మీడియాలో పంచుకున్నారు.

'ఏమది' అనే డైలాగ్ చెబుతున్న వీడియోని పోస్ చేసిన చరణ్.. ఇందులో దర్శకుడు బుచ్చిబాబుని కూడా ఓ రేంజులో ఆటాడుకున్నట్లు కనిపించాడు. 'చికిరి చికిరి పాటలో మోహిత్ చౌహన్ వాయిస్‌కి నువ్వు ఎంత యాక్టింగ్ చేశావంటే ఆయనే పాడాడా అని డౌట్ వచ్చిందయ్యా. నా డబ్బింగ్‌లో అలా యాక్ట్ చేయకు' అని చరణ్ తెగ ఏడిపించేశాడు. ఈ వీడియో ఫన్నీగా అనిపిస్తూ అభిమానుల్ని ఎంటర్‌టైన్ చేస్తోంది. 'పెద్ది' నుంచి వచ్చిన తొలి పాట 'చికిరి చికిరి' అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. సోమవారం(మార్చి 02) ఈ మూవీ నుంచి రెండో సాంగ్ రిలీజ్ కానుంది. ఇకపోతే స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌తో తీసిన ఈ సినిమాలో రామ్ చరణ్ సరసన జాన్వీ కపూర్ హీరోయిన్. కన్నడ హీరో శివరాజ్ కుమార్ కీలక పాత్ర చేశారు. జగపతిబాబు, దివ్యేందు తదితరులు ఇతర కీలక పాత్రలు పోషించారు. ఏఆర్ రెహమాన్ సంగీతమందించారు.

## పెళ్లిపై స్పందించిన త్రిష.. నచ్చిన వ్యక్తి దొరికినప్పుడేనంటూ ఆసక్తికర వ్యాఖ్యలు

దక్షిణాది సినీ పరిశ్రమలో రెండు దశాబ్దాలుగా అగ్ర కథానాయికగా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ మరోసారి తన వ్యక్తిగత జీవితం గురించి చేసిన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. నటనతో పాటు తన వ్యక్తిత్వంతోనూ ప్రత్యేక గుర్తింపు పొందిన త్రిష పెళ్లి, విడాకులు, సహజీవనం వంటి అంశాలపై గతంలో వెల్లడించిన అభిప్రాయాలు తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఒక ఇంటర్వ్యూలో "మీ పెళ్లి ఎప్పుడు?" అనే ప్రశ్నకు త్రిష స్పష్టమైన సమాధానం ఇచ్చారు. "చాలామంది నన్ను పెళ్లి గురించి అడుగుతుంటారు. కానీ నాకు ఒకటే సమాధానం ఉంది. నాకు నచ్చిన, సరైన వ్యక్తి దొరికితేనే నేను పెళ్లి చేసుకుంటాను. ఒకవేళ అలాంటి వ్యక్తి దొరకకపోతే పెళ్లి జరగకపోయినా నాకు ఎలాంటి అభ్యంతరం లేదు," అని ఆమె తెలిపారు. త్రిష వ్యాఖ్యల్లో స్పష్టత, ఆత్మవిశ్వాసం కనిపించాయి. పెళ్లి అనేది కేవలం సమాజం కోసం తీసుకునే నిర్ణయం కాదని, జీవితాంతం కలిసి జీవించగలమనే నమ్మకం కలిగినప్పుడే ఆ అడుగు వేయాలని ఆమె అభిప్రాయపడ్డారు. "నేను పెళ్లి చేసుకుంటే అది విడాకుల వరకు వెళ్లకూడదని భావిస్తున్నాను. అందుకే తొందరపడి ఎలాంటి తప్పుడు నిర్ణయం తీసుకోను," అని త్రిష వివరించారు. తన స్నేహితుల్లో చాలామంది ఇష్టం లేని పెళ్లిళ్లు చేసుకుని బాధపడుతున్నారని, అలాంటి జీవితం తనకు వద్దని ఆమె స్పష్టం చేశారు. ఇష్టం లేని వ్యక్తితో కలిసి నరకం అనుభవించడం కంటే ఒంటరిగా ఉండటం మేలని త్రిష అభిప్రాయపడ్డారు. ప్రేమలో పడటం కంటే తన జీవితాన్ని పంచుకోగలిగే మంచి భాగస్వామి కావాలని, తనకు నచ్చిన వ్యక్తితో సంతోషంగా జీవించడమే తన లక్ష్యమని తెలిపారు. త్రిష చేసిన ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం నెట్టింట చర్చనీయాంశంగా మారాయి. ఆమె అభిప్రాయాలకు కొందరు మద్దతు తెలుపుతుండగా, మరికొందరు వివిధ కోణాల్లో స్పందిస్తున్నారు. అయితే పెళ్లి విషయంలో సమాజపు ఒత్తిడికి లోనుకాకుండా, తన నిర్ణయాన్ని తాను తీసుకోవాలనే సందేశాన్ని త్రిష స్పష్టంగా ఇచ్చారని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ఇదిలా ఉంటే, త్రిష ప్రస్తుతం పలు ఆసక్తికర ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కెరీర్ పరంగా వరుస అవకాశాలతో దూసుకుపోతూనే, వ్యక్తిగత జీవితం విషయంలో మాత్రం ఆచితూచి అడుగులు వేస్తున్నారని చెప్పాలి. కాగా, ఈ మధ్య విజయ్ డైవర్స్ ఇష్యూలో త్రిష పేరు బయటకు రావడం హాట్ టాపిక్ అయిన విషయం విదితమే.





## అల్లు అర్జున్ అలా చెప్పేసరికి ఎగిరి గంతేశాను

సాధారణంగా యాంకర్స్, సీరియల్ నటులు.. సినిమాల్లో ఛాన్సులు దక్కించుకునేందుకు చాలానే కష్టపడుతుంటారు. వీళ్లలో కొందరికి అప్పుడప్పుడు ఊహించని అవకాశాలు దక్కుతూ ఉంటాయి. అలాంటి వాళ్లలో హరితేజ ఒకరు. 20కి పైగా సీరియల్స్‌లో నటించిన యాంకర్‌గానూ పలు ఈవెంట్స్ హోస్టింగ్ చేసింది. బిగ్‌బాస్ తొలి సీజన్‌లో పాల్గొని ఫినాలే వరకు వచ్చి మంచి గుర్తింపు తెచ్చుకుంది. తర్వాత వరసగా పలు తెలుగు సినిమాల్లో సహాయ పాత్రల్లో కనిపించింది. కొన్నిరోజుల క్రితం ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఈమె.. అల్లు అర్జున్ మూవీలో ఛాన్స్ రావడంతో తను ఎలాంటి సాహసం చేశానో బయటపెట్టింది. 'అల్లు అర్జున్ పక్కన స్లిమ్, ఫెర్ఫెక్ట్‌గా కనిపించాలని పెద్ద నిర్ణయం తీసుకున్నాను. 'డీజే'(దువ్వాడ జగన్నాథం)లో అవకాశం వచ్చిన తర్వాత స్లిమ్‌గా కనిపించాలని వరసగా 15 రోజులు ఆహారం తినడం మానేశాను. కేవలం లిక్విడ్ డైటే తీసుకున్నాను. దాంతో కొంత సన్నబడి సినిమాలో బాగానే కనిపించాను. షూటింగ్ రేపు ఉందనగా ముందురోజు ఉత్సాహంతో నిద్ర కూడా పట్టలేదు. ఇక సెట్‌లో జరిగిన సంఘటన అయితే జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకం. సెట్‌కి వెళ్లగానే అల్లు అర్జున్,నా దగ్గరకు వచ్చి 'బిగ్‌బాస్'లో నీ ఫెర్ఫార్మెన్స్ చూశాను. నీ వర్క్ చాలా నచ్చింది' అని అన్నారు. ఆ మాట వినగానే ఎగిరి గంతేశాను' అని హరితేజ.. బన్నీతో పనిచేసిన అనుభవం గురించి చెప్పుకొచ్చింది. బిగ్‌బాస్ షో నుంచి బయటకొచ్చిన తర్వాత అఆ, రాజా ది గ్రేట్ తదితర సినిమాల్లో కాస్త గుర్తింపు ఉన్న పాత్రలు హరితేజ చేసింది. తర్వాత పెళ్లి చేసుకుంది. కొన్నాళ్ల క్రితమే కూతురు పుట్టడంతో ఫ్యామిలీ లైఫ్ ఎంజాయ్ చేస్తోంది. బిగ్‌బాస్ 8వ సీజన్?లో వైల్డ్ కార్ట్ ఎంట్రీగా మళ్లీ వచ్చింది గానీ పెద్దగా మెప్పించకలేకపోయింది. ఏదేమైనా బన్నీ గురించి చెప్పి ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

## ఒక్కటి తప్పితే మిగతా వాటి పరిస్థితి సేమ్





సాధారణంగా ఫిబ్రవరి నెలలో టాలీవుడ్ పెద్ద సినిమాలేం రిలీజ్ పెట్టుకోవు. ఎందుకంటే అంతకు కొన్నిరోజుల ముందే సంక్రాంతి ఉంటుంది. ఆ టైంలో స్టార్ హీరో తమ మూవీస్ విడుదల చేసి ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంటారు. దీంతో ఫిబ్రవరిలో దాదాపుగా మిడ్ రేంజ్ లేదా చిన్న చిత్రాలే విడుదల అవుతుంటాయి. ఈసారి కూడా అలానే వచ్చాయి కానీ ఓ సెంటిమెంట్ బ్రేక్ అయింది. ఇంతకీ ఏంటి విషయం? ఫిబ్రవరి తొలివారంలో చిన్న సినిమాలు చాలానే వచ్చాయి. వాటిలో కాస్తోకూస్తో చెప్పుకదగ్గది అంటే గుణశేఖర్ తీసిన 'యుఫోరియా'నే. చాన్నాళ్ల తర్వాత తన స్టైల్ మార్చి, ట్రెండీ యూత్ సబ్జెక్ట్‌తో మూవీ తీసినప్పటికీ ఫ్లాప్ అయింది. కమ్ బ్యాక్ ఇద్దామనుకున్నా సీనియర్ దర్శకుడికి నిరాశే ఎదురైంది. ఇవి కాకుండా విత్ లవ్, బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ, బ్లడ్ రోజెస్, లగ్గం టైమ్, ఎర్రచీర తదితర మూవీస్ రిలీజయ్యాయి కానీ ఇవన్నీ కూడా డిజాస్టర్స్ అయ్యాయి. రెండోవారం విశ్వక్ సేన్-అనుదీప్ కాంబోలో 'ఫంకీ', సంతోష్ శోభన్ 'కపుల్ ఫ్రెండ్లీ' రిలీజ్ కాగా.. వీటిలో హిట్ అవుతుందనుకున్న ఫంకీ ఘోరమైన డిజాస్టర్ అయింది. ఏ మాత్రం అంచనాల్లేని 'కపుల్ ఫ్రెండ్లీ' సక్సెస్ అందుకుంది. హిట్ అనిపించుకుని ఊహించిన దానికంటే కాస్త ఎక్కువగాగనే కలెక్షన్స్ సొంతం చేసుకుంది. సీనియర్ నటుడు అర్జున్ దర్శకుడిగా మారి, కూతురినే హీరోయిన్‌గా పెట్టి తీసిన 'సీతా పయనం' కూడా ఫ్లాప్ అయింది. వీటితో పాటు అమరావతికి ఆహ్వానం, స్కై, నిలవే కూడా ఏ మాత్రం నిలబడలేకపోయాయి. మూడోవారంలో సుహాస్ 'హే బలవంత్', నవాబ్ కేఫ్ మూవీస్ వచ్చాయి. వీటిలో సుహాస్ సినిమా బాగుందని అన్నారు గానీ జనాలు ఎందుకో దీన్ని లైట్ తీసుకున్నారు. ఇక నవాబ్ కేఫ్ అయితే తొలిరోజుకే ఫ్లాప్ టాక్ ముద్ర వేయించుకుంది. చివరి వారం శ్రీ విష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' అనే కామెడీ మూవీ రిలీజైంది. సోలో విడుదల కావడంతో ఏమైనా కలిసొస్తుందేమో అనుకున్నారు. ఇందులో కామెడీ ఏ మాత్రం నవ్వేలా లేకపోవడంతో జనాలు దీన్ని కూడా రిజెక్ట్ చేసినట్లే కనిపిస్తున్నారు. రేపటికల్లా దీని అసలు రిజల్ట్ ఏంటనేది తేలుతుంది. ఓవరాల్‌గా ఫిబ్రవరి నెలలో 20 సినిమాలు, థియేటర్లలోకి వస్తే ఒక్క 'కపుల్ ఫ్రెండ్లీ' మాత్రమే ఆకట్టుకుంది. కానీ ఇది మరీ అంత సూపర్ హిట్ అయితే కాలేకపోయింది. గత కొన్నాళ్ల నుంచి తీసుకుంటే 2020లో భీష్మ, 2021లో ఉప్పెన, 2022లో డీజే టిల్లు, 2023లో సర్, 2024లో ఊరిపేరు భైరవకోన, 2025లో తండేల్.. సక్సెస్ కావడంతో పాటు మంచి వసూళ్లు కూడా అందుకున్నాయి. ఈసారి మాత్రం అలాంటి మ్యాజిక్ ఏ సినిమా విషయంలోనూ జరగలేదు. తద్వారా కొన్నేళ్ల పాటు సాగిన సెంటిమెంట్ బ్రేక్ అయింది!

I PRINTED, PUBLISHED & OWNED By M.SUNIL KUMAR at SWAMY OFFCET PRINTERS #1/339/17SREE RAM NAGAR, BHARPET, KURNOOL DISTRIC, ADONI 518301.
EDITOR : M.sunil kumar, #1/339/17, sree ram nagar, bharpet,near nobel college ,ramjal road Adoni kurnool district- 518301 Andhra Pradesh. E-mail: Suryaudhayamdaily@gmail.com